

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

గురువారం
19-12-2024
పేజీలు 12

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


## సఫాయి కర్మచారిలకు

# పునరావాసం కల్పించాలి

### జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డా.పి.పి. వావా



**పార్వతీపురం, డిసెంబరు 18, మేజర్‌న్యూస్**

సఫాయి కర్మచారి (పారిశుధ్య కార్మికులు) లకు పునరావాసం కల్పించాలని జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డా.పి.పి. వావా అన్నారు. సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు వావా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సఫాయి కర్మచారిలకు విధిగా పునరావాసం కల్పించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను వారికి అమలు చేయాలని, బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆయన ఆదేశించారు. బ్యాంకు రుణాలకు ష్యూరిటీలు అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో పశువులు, కోళ్ల తదితర పెంపకం యూనిట్ల మంజూరు చేయవచ్చని, సేవా రంగంలోనూ అనేక అవకాశాలను కల్పించవచ్చని ఆయన చెప్పారు. జాతీయ సఫాయి కర్మచారి ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సఫారీ కర్మచారి కుటుంబ సభ్యులకు వివిధ రంగాల్లో శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. సఫారీ కర్మచారి విధివశాత్తు మరణించినప్పుడు తక్షణం కుటుంబ సభ్యులకు ఉద్యోగాన్ని కల్పించాలని ఆయన అన్నారు. ఎట్టి జాప్యం ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. కార్మికులకు అవసరమగు దుస్తులు, బూట్లు, చేతి గ్లోవ్స్, నూనె తదితర సామాగ్రిని విధిగా అందజేయాలని ఆయన అన్నారు హెపటైటిస్ - బి వాక్సిన్ వేయించాలని, నిర్దేశిత సమయంలో వైద్య శిబిరాలను నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు అందవలసిన ప్రతి ప్రయోజనాన్ని విధిగా అందించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఆయన అన్నారు. పారిశుధ్య కార్మికుల ఆదాయాలకు అతీతంగా ప్రభుత్వం ఇళ్ళు మంజూరు చేయాలని ఆయన చెప్పారు.

# ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ జిల్లా పర్యటన

### ప్రజాభిప్రాయం సేకరించిన షెడ్యూల్ కులాల ఉప-వర్గీకరణ ఏక సభ్య కమిషన్ చైర్మన్ విశ్రాంత ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా

**విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్**

షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ బుధవారం జిల్లాలో పర్యటించింది. విశ్రాంత ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య కమిషన్ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు సంబంధించిన అంశంపై ఆయా షెడ్యూలు కులాల ప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాల నాయకుల నుంచి ఏక సభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా వినతులు, సూచనలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తో కలసి స్వీకరించారు. 194 వినతులు, మెమోరాండంలను వివిధ షెడ్యూల్డ్ ఉప కులాల ప్రతినిధుల నుంచి సేకరించారు. ఈ సందర్భంగా పలు కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, కులాల పునర్విభజనపై వచ్చిన ఫిర్యాదులు, విజ్ఞప్తులను పూర్తిగా చర్చించి తదుపరి చర్యల నిమిత్తం కమిషన్ ప్రభుత్వానికి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, డిజేబుల్ వెల్ఫేర్ సహాయ సంచాలకులు జె.మాధవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్య పద్మతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# వ్యవసాయ ఉత్పత్తుల ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

### స్కిల్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

**విజయనగరం బ్యూరో, డిసెంబరు 18, మేజర్‌న్యూస్**

జిల్లాలో పండించే వ్యవసాయ ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమల ఏర్పాటుకు యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా విధానాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పండించే వరి, మామిడి, మొక్కజొన్న వంటి వ్యవసాయ ఉద్యాన ఉత్పత్తులను ఆధారం చేసుకొని పరిశ్రమలు ఏర్పాటుచేయడంపై జనవరి మొదటివారంలో పారిశ్రామిక సదస్సు నిర్వహించాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ఈ సదస్సు ద్వారా ఔత్సాహిక యువ పారిశ్రామిక వేత్తల్లో అవగాహన కలిగించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయి నైపుణ్యాభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నైపుణ్య శిక్షణ పొందిన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం కోసం జిల్లాలోని మూడు డివిజన్ కేంద్రాల్లోనూ మెగా ఉద్యోగమేళాలు నిర్వహించాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనే ఆసక్తి వున్నవారికి పరిశ్రమలు నెలకొల్పడంపై శిక్షణ కార్యక్రమాలు నిపుణుల ద్వారా ఏర్పాటు చేయాలన్నారు. ఎస్.సి., ఎస్.టి.యువత, మహిళలు, దివ్యాంగులు తదితర వర్గాల వారికోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు.

సమావేశంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ చక్రవర్తి, స్కిల్ డెవలప్ మెంట్ జిల్లా మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఉద్యానశాఖ డి.డి. జమదగ్ని, వ్యవసాయశాఖ డి.డి. అన్నపూర్ణ, ఎల్.డి.ఎం. రమణమూర్తి, ఐ.టి.ఐ.కన్వీనర్ వి.వి.గిరి, సిపిఓ పి.బాలాజీ, జిల్లా ఉపాధి కల్పన అధికారి అరుణ తదితరులు పాల్గొన్నారు.



# ఒడిస్సా డిప్యూటీ సీఎంకు బిజెపి నేతల సన్మానం



**అరకులోయ, డిసెంబర్ 18, మేజర్ న్యూస్**

అంతర్రాష్ట్రం ఒడిస్సా ఉప ముఖ్యమంత్రి ప్రవతి పరిధాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి,బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బుధవారం ఘనంగా సన్మానించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఖ్యాతిగాంచిన అరకులోయ పరిసర ప్రాంతాల ప్రకృతి,కృత్రిమ అందాలను వీక్షించేందుకు ఇక్కడకు విచ్చేసిన ఒడిస్సా డిప్యూటీ సీఎంని బిజెపి, బిజెవైఎం నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వానం పలికారు. అరకులోయ ముఖ ద్వారంలో ఉన్న హెలిప్యాడ్ వద్ద ఉపముఖ్యమంత్రికు పుష్పగుచ్చాలు అందజేసి సాధారంగా స్వాగతం పలికి పర్యాటక సందర్శిత ప్రాంతాలకు తీసుకువెళ్లారు.ఒడిస్సా డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికి సత్కరించిన వారిలో బిజెపి అరకులోయ మండలశాఖ అధ్యక్షుడు స్వాబి.రామ్ చందర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మినుముల.గోపాల పాత్రుడు, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి.మత్స్యకొండ బాబు,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు వంతల దేవదాసు, కన్వీనర్ శెట్టి.రాజు, యువ మోర్చా నేతలు కొర్ర.దేవా, కిల్లో మోహన్ తదితరులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకతమై ఉన్న నేపథ్యంలో ఒడిస్సా డిప్యూటీ సీఎం ఆంధ్రా ఊటీ అందచందాల అరకులోయ పర్యటన విజయవంతంగా ముగిసింది.గట్టి పోలీసు బందోబస్తు మధ్య ఉప ముఖ్యమంత్రి పర్యటన కొనసాగింది.ప్రత్యేక పోలీసు బలగాలు అరకు లోయను జల్లెడ పట్టాయి.

# శ్రీ హరిపురంలో గంజాయి డెన్!

### పాడుపడ్డ ఇంటిలో అక్రమంగా గంజాయి నిలువ -కేజీల కొలది గంజాయి స్వాధీనం -పరారీలో నిందితులు! -నిందితుల కోసం పోలీసుల గాలింపు.. -గంజాయి మత్తులో ఉక్కిరిబిక్కిరి అవుతున్న విశాఖ



**విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్**

విశాఖలో గంజాయి అక్రమ రవాణా, అక్రమ నిల్వలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. అటు ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్న, ఇటు పోలీసులు ఎంతమంది ని అరెస్ట్ చేస్తున్న సరే ఈ వ్యవహారం అంతకంతకూ పెరుగుతుంది. గత ప్రభుత్వం లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా ఈ పరిస్థితిలో ఎటు వంటి మార్పు కనిపిం చడం లేదు.గంజాయి స్మగ్లింగ్ చేసే ముఠాల సంఖ్య మరింత పెరుగుతున్నాయి. నేడు గంజాయికి కేరాఫ్ అడ్రస్ గా మారుతూ ఉండటంతో సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. తాజాగా శ్రీహరి పురంలో గంజాయి డెన్ బయట పడటంతో విశాఖలో ఏ స్థాయిలో గంజాయి స్మగ్లింగ్ చేసే వాళ్ళు తమ వ్యవహారాలను నడుపుతు న్నారో అవగతమవుతుంది. శ్రీహరిపురం పరిధిలోని పాడుబడ్డ ఇంటిలో ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో గంజాయి కలకలం రేపడంతో ఒక్కసారిగా స్థానికులు ఆందోళనకు గురయ్యారు!! ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీ సమీపంలోని యంఐజి -1 లో పాడుబడ్డ ఇంటిలో 100 గంజాయి ఉందనే విషయాన్ని గుర్తిం చిన స్థానికులు ఈ సమాచారాన్ని స్థానిక మల్కాపురం పోలీసులకు చేరవేయడంతోనే గంజాయి డెన్ విషయం వెలుగు చూసింది. ఆ పాడుబడ్డ ఇంటిలో నిల్వవుంచిన ఇంటిని సోదా చేసిన పోలీసులు అక్కడ భారీ ఎత్తున గంజాయి నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. ఈ సోదాలలో పట్టుబడ్డ వంద కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**బీహార్ కు చెందిన యువకులే నిందితులు..!**

శ్రీహరి పురం పరిధిలోని పాడుబడ్డ ఇంటిలో ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో భారీ ఎత్తున పట్టుబడ్డ గంజాయి వ్యవహారంలో బీహార్ కి చెందిన యువకులే నిందితులుగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. ఆ పాడుబడ్డ ఇంటిలో బీహార్ కు చెందిన నలుగురు బ్యాచిలర్ యువకులు కొన్నేళ్లుగా అద్దెకు ఉంటున్నారు. ఈ గంజాయి విషయం వెలుగు చూడటం తో ఆ నలుగురు యువకులు పరారీ అయ్యారు. కేసు నమోదు చేసిన పోలీసులు గంజాయి స్వాధీనం చేసుకుని పరారీలో ఉన్న యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

**యువకుల తీరుపై మొదటి నుంచి అనుమానమే ..!**

పాడుబడ్డ ఇంటిలో అద్దెకు ఉంటున్న బీహార్కు చెందిన నలుగురు యువకులపై అనుమానం ఉందని స్థానికులు చెబుతున్నారు. వారి ప్రవర్తన శైలి, వ్యవహరించే తీరు, మాట్లాడే విధానం వలన వారి పట్ల మరింత సందేహం కలిగిందని అంటున్నారు. ఆ అనుమానంతోనే వారిని నిశితంగా గమనించగా వారు చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతున్నట్లు సందేహం వచ్చిందని చెబుతున్నారు. ఈ క్రమంలోనే వారు అద్దెకు ఉంటున్న ఇంట్లో ఇంట్లో భారీగా గంజాయి నిల్వలు మిగతా 2లో

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనకు ఏర్పాట్లు

### అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వెల్లడి

**అరకులోయ, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల.పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతంలో పర్యటిస్తున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ వెల్లడించారు. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఏజెన్సీ పర్యటన ఏర్పాట్లపై స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అనంతగిరి మండలంలో ఈనెల 21వ తేదీ శనివారం పర్యటించనున్నారన్నారు.అనంతగిరి మండలం, పినకోట పంచాయతీ,గుమ్మంతి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొంటారని ఆయన చెప్పారు.పంచాయత్ రాజ్ ఆధ్వర్యంలో 17 కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన ఏడు రహదారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.ఈ రోడ్ల ద్వారా పినకోట పంచాయతీకి చెందిన 18 హెబిటేషన్లకు రహదారి సౌకర్యం ఏర్పడుతోందన్నారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి డిప్యూటీ సీఎం పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్టు ఆయన చెప్పారు.గుమ్మంతి, బల్లగరువు, దిబ్బపాలెం, రెడ్డిపాలెం, మల్లంపేట గ్రామాల్లో ఉన్న అంగన్వాడి భవనాలు, వైద్య సదుపాయాలపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో జలజీవన్ మిషన్ కింద చేపట్టిన రక్షిత మంచినీటి పథకాలను వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.సమావేశం అనంతరం కలెక్టర్ గుమ్మంతి గ్రామ సందర్శనకు బయలుదేరి వెళ్లారు.ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. వేణుగోపాల్,పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి.కొండయ్య పడాల్, పి ఐ యు ఎడ్యుకేటివ్ ఇంజనీరు శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.బి. ఎస్.నంద్, మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ సేవా పథకం మిగతా 2లో



# రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

### ధాన్యం విక్రయంలో ఇబ్బందులు పరిష్కారానికి జిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు :సంయుక్త కలెక్టరు ఎం.జాహ్నవి

**అనకాపల్లి ప్రతినిధి, డిశంబరు 18, మేజర్‌న్యూస్**



తుపాను కారణంగా అనకాపల్లి జిల్లాలో భారీ వర్షాలు కురిస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో వరి సాగుచేసిన రైతులు రాబోవు రెండు మూడు రోజుల్లో వరి కోతలు వాయిదా వేసుకోవా ల్సిందిగా తెలిపారు. ఇప్పటికే కోసిన పంటను సురక్షిత స్థలంలో ఎత్తయిన ప్రదేశంలో ఉండేలా చూసుకోవాలని, కోసిన పంట పై టార్పాలిన్ కప్పి వర్షపు నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకొని పంట నాణ్యత కాపాడాలన్నారు. కోతలు కోసి కళ్ళాల్లో ఉన్న ధాన్యం రక్షణకు ఇప్పటికీ 600 టార్పాలిన్లను అవసరమైన రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. వర్షాలకు ధాన్యం తడవకుండా కప్పేందుకు ఇంకా అవసరమైన టార్పాలిన్‌లు కొనుగోలు చేసి అందించ బడునన్నారు. పంటల రక్షణకు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలనన్నారు. వర్షాలు కారణంగా దాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన నేరుగా జిల్లా కంట్రోల్ రూమ్ నెంటర్లు 8008901584, 9492821030 కి పిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ధాన్యం సేకరణకు సంబంధించి జిల్లాలో డిశంబరు 9వ తేదీ నుండి 72 దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయడం జరిగిందని, ఇందులో ముందుగా దేవరపల్లి, మాడుగుల, చోడవరం, రావికమతం మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని తెలిపారు. మరికొన్ని మండలాల్లో కసింకోట, రాంబిల్లి, ఎలమంచిలి ఇప్పుడిప్పుడు మిగతా 2లో

# జీవీఎంసీలో ప్రతి శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగంపై ఫిర్యాదులు స్వీకరణ

### జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

**విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్**



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగం కు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులను, వినతులను స్వీకరించడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జివిఎంసిలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్నప్పటికీ పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి అధికంగా ప్రజల నుండి ఫిర్యాదులు/వినతులు వస్తున్నాయని కమీషనరు తెలిపారు. కావున పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఫిర్యాదులను, వినతులను ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుండి పట్టణ ప్రణాళిక అధికారులు ప్రత్యేకంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వీకరిస్తారని కమీషనరు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ తెలియజేశారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు డైరెక్టర్ సూర్య లక్ష్మి, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.మురళి, జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు, పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్.కుమార్, స్థానిక ఐసిడిఎస్ పిఓ కె.శారద, అనంతగిరి ఐసిడిఎస్ పిఓ, గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరాశాఖ అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

కోతలు మొదలుపెట్టారని, జిల్లాలో ఇప్పటివరకు 406.16 మెట్రిక్ టన్నులు ధాన్యం 124 మంది రైతుల దగ్గర కొనుగోలు చేయడం జరిగిందని, 117 మంది రైతుల ఖాతాలో 87లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. 48 గంటల్లో ధాన్యం మరియు గోని సంచులు, హమాలీలు (పెట్టుకున్న రైతులకు) డబ్బులు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, కాబట్టి రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు తమ దాన్యాన్ని అమ్ముకోకూడదని విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వానికి దాన్యం అమ్మదలచిన రైతులు మీ దగ్గరలో ఉన్న దాన్యం కొనుగోలు కేంద్రాలు (ఆర్ ఎస్ కె) లను సంప్రదించవలెనని జాయింటు కలెక్టరు తెలిపారు.

## శ్రీ హరిపురంలో గంజాయి డెన్!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నట్లు గమనించామని వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలియజేశారు.

**రెచ్చిపోతున్న గంజాయి స్మగ్లర్లు..**

పోలీసుల మెతక వైఖరితో గంజాయి స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు. గంజాయి స్మగ్లర్ల పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించిన అది అమలు కాకపోవడం విచారకరం. ఈ కేసులలో కొందరిని అరెస్టు చేసి గంజాయి పై చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు తప్ప పూర్తిస్థాయిలో చర్యలకు ఉపక్రమించడం లేదు. 100 రోజులలో గంజాయి నిర్మూలన చేస్తామని స్వయంగా హోంమంత్రి వంగలపూడి అనిత ప్రకటించడం జరిగింది. ఈ దిశగా చర్యలు తీసుకుంటామని కూడా పోలీసులు పేర్కొనడం జరిగింది. కానీ అందుకు పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. విశాఖలో గంజాయి స్మగ్లర్లు నిరాటంకంగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తు న్నారు. విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తున్నారు. అక్రమ రవాణాతో పాటు అక్రమంగా భారీ ఎత్తున నిలువలు చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం గంజాయి పై ఉక్కు పాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

## వెంకట రామయ్య గారి తాలూకా సినిమా షూటింగ్ ప్రారంభం





భీమిలి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

ఎస్ వీ కే సినిమా, కోమలి క్రియేషన్స్ బ్యానర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వెంకట రామయ్య గారి తాలూకా (కేరాఫ్ సీతారాం పురం) సినిమా షూటింగ్ విశాఖ భీమిలి బీచ్ రోడ్ లో గల రామానాయుడు స్టూడియోలో ప్రారంభం అయ్యింది చిత్ర సమర్పకుడు, విశాఖ దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక కుటుంబ కథ నేపథ్యంలో అద్భుతంగా రాసిన కథతో తీస్తున్న ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అన్నారు ప్రేక్షకులు అందరూ సినిమాతో బాగా కనెక్ట్ అవుతారు అన్నారు. దర్శకుడు సతీష్ జయమ్మ పంచాయతీ ఫేం హీరో దినేష్ ఈ చిత్రంలో నటిస్తున్నారు అని దర్శకుడు తెలిపారు ఈ టీవీ ప్రభాకర్ కుమార్తె గిరిజ హీరోయిన్‌గా నటిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో సంగీత దర్శకుడు అర్జున్,ఈటీవీ ప్రభాకర్,నిర్మాత కోమలి ఇతర సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

## సెమ్స్‌లో వైజాగ్ జనరల్ కార్గో బెర్త్ సహకారంతో

# ఉచిత ఉపాధి శిక్షణ

### నియామక పత్రాలు అందజేసిన విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

సెమ్స్‌లో వైజాగ్ జనరల్ కార్గో బెర్త్ (వీజీసీబీ ) సహకారంతో ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమం మొదటి బ్యాచ్ కి నియామక పత్రాలు అందజేత కార్యక్రమం వైజాగ్ జనరల్ కార్గో బెర్త్ (వీజీసీబీ ) కార్పొరేట్ సామాజిక బాధ్యత లో (సీఎస్సార్ ) భాగంగా షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ స్థాపించిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిపిబిల్డింగ్ (సెమ్స్) సహకారంతో పోర్ట్ పరిసర ప్రాంత మరియు జీవీఎంసి పరిధిలోని 90 మంది నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా మొదటి బ్యాచ్లో శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు నియామక పత్రాలను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశి కృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా అందచేయటం జరిగిందని సెమ్స్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కే. సేతు మాధవన్ ఒక ప్రకటనలో తెలిపారు. చీఫ్ గెస్ట్ గా విచ్చేసిన వంశి కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ చీఫ్ మినిస్టర్ ఆదేశానుసారం కూటమి ప్రభుత్వం ఏడాదికి 1,20,000 మంది నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి కల్పించటం లక్ష్యంగా పెట్టుకుందని దీనిలో భాగంగా సెమ్స్ లాంటి సంస్థల అవసరం ఎంతో ఉందని, విజయవంతంగా శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్న మహిళా అభ్యర్థులను అభినందిస్తూ సభాముఖంగా చెప్పటం జరిగింది. వీజీసీబీ సంస్థ సిఓఓ పవన్ కుమార్ మాట్లాడుతూ, మొదటి బ్యాచ్ లో 30 మంది మహిళా అభ్యర్థులకు ఇన్వెంటరీ కంట్రోలర్ కోర్సులో శిక్షణ ఇచ్చామని మరియు 30 మందితో ఎలక్ట్రీషియన్ బ్యాచ్ ఈ రోజు నుండి ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీజీసీబీ సిఎస్సార్ హెడ్ శ్రీలక్ష్మి, కుమారి క్రీన విపుల్ మరియు సెమ్స్ నుండి సిఓఓ కమాండర్ గోపి కృష్ణ శివ్వం, ఐఎన్ (రిటైర్డ్), ప్రాజెక్ట్ హెడ్ ప్రజీత్ కురుప్ తో పాటు వెస్ట్ జనసేన పార్టీ ఇన్చార్జి, స్టేట్ డైరెక్టర్ ప్రశాంతి, స్థానిక కార్పొరేటర్ సురేష్ పాల్గున్నారు.

## 21 నుండి గోవింద్ దేవ్ మహారాజ్ చే మహాభారత కథ

విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్



మహా విశాఖ నగరంలో మొట్ట మొదటిసారిగా ప్రసిద్ధ ఆధ్యాత్మిక గురువు, అయోధ్య రామ తీర్థ ట్రస్ట్ కోశాధికారి గోవింద్ దేవ గిరి మహారాజ్ చే మహా భారత్ కథ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు ఉత్తర భారత నిర్వాహకులు సునీల్ చౌదరి, సమన్వయకర్త సునీల్ బాలాసరియా తెలిపారు. నగరంలోని గాదిరాజు ప్యాలెస్ వేదికగా ఈనెల 21 వ తేదీ నుండి 27 వ తేదీ వరకు ప్రతి రోజు మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు మహా భారత కథ యజ్ఞం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇందులో మహా భారతంలో పాండవులు కౌరవుల జననం, బాల్యం, వివాదాలు, వివాహం, యుద్ధానికి దారి తీసిన పరిస్థితులు, మహా భారత యుద్ధం ఇలా విభిన్న అంశాలు సహా కృష్ణ భగవాన్ లీలలు, భగవద్గీత ప్రవచనం తదితర అంశాలను గోవింద్ మహారాజ్ తన మధుర గానంతో వివరిస్తారని వారు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 21వ తేదీ ఉదయం వైఎంసిఏ నుండి గాదిరాజు ప్యాలెస్ వరకు భక్తులచే కలశ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో భక్తులు పాల్గొని మహా భారత కథ యజ్ఞం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అశోక్ అగర్వాల్, అశోక్ కానోడియా, రమేష్ బంగర్, హరి బారాడియా అనిల్ కుమార్ జోషి తదితరులు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

# 21న విశాఖలో నూర్ బాషా జనగర్జన

### - హాజరు కానున్న ఏపీ స్పీకర్, మైనార్టీ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు

### - విజయవంతం చేయాలంటూ దూదేకుల ముస్లిం సంఘం ప్రతినిధులు పిలుపు



విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

ఏళ్ల తరబడి గుర్తింపు కోసం పోరాటం చేస్తున్న నూర్ బాషా దూదేకుల ముస్లిం సంఘాలు ఇప్పుడు జన గర్జనకు పిలుపునిచ్చాయి. ఈ నెల 21న శనివారం పెందుర్తి పోర్టు కల్యాణ మండపంలో చలో పెందుర్తి.. జై దూదేకుల ముస్లిం ఇండియన్, ముస్లిం మైనారిటీ, ఏపీ నూర్ భాషా ముస్లిం సంఘం ప్రతినిధుల ప్లీనరీ సమావేశం నిర్వహి0చనున్నారు. ఈ మేరకు ఆయా సంఘాల ప్రతినిధులు బుధవారం విశాఖలోని పబ్లిక్ లైబ్రరీలో మీడియాతో మాట్లాడారు. చట్టసభల్లో తమకూ ప్రాతినిధ్యం కల్పించాలని, దామాషా లెక్కల ప్రకారం తమకు దక్కాల్సిన సంక్షేమ పథకాలు అందేలా చూడాలని నేతలు డిమాండ్ చేశారు. 20నుంచి 21వరకు జరగనున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా తమ సంఘం భవనం కూడా ప్రారంభించనున్నామన్నారు. శనివారం నాటి కార్యక్రమానికి ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి ఎన్ ఎండీ ఫరూక్ సహా ఎంపీ, ఎమ్మెల్యేలు, ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తదితరులు హాజరుకానున్నట్టు చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసి, తమ సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఏపీ నూర్ భాషా ముచలో పెందుర్తి పేరిట ఈ నెల 20 వ తేదీ న జై దూదేకుల ముస్లిం ఇండియన్, ముస్లిం మైనారిటీ, ఏపీ నూర్ భాషా ముస్లిం సంఘం ప్రతినిధుల ప్లీనరీ పేరిట జరగనున్న బహిరంగ సభ పెందుర్తిలోని ప్రశాంత్ నగర్ పోర్టు కల్యాణ మండపానికి ఉమ్మడి ఉత్తరాంధ్రా జిల్లాల నుంచి 10వేల మంది హాజరు కానున్నట్టు ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర అధ్యక్షుడు షేక్ సుభాన్, వెల్లడించారు. నూర్ భాషా.. దూదేకుల జనగర్జన కోసం ఇప్పటికే ఆహ్వాన కమిటీ కూడా ఏర్పాటు చేశామన్నారు. తొలుత ఈ నెల 21న పెందుర్తి ద్రోణంరాజు నగర్ లో విశాఖ జిల్లా నూర్ భాషా, దూదేకుల భవన్ ప్రారంభమవుతుందన్నారు. నూర్భాసియ ప్రముఖులు, ప్రజా ప్రతినిదులు జనగర్జనలో పాల్గొంటారన్నారు. ఈ గర్జనలో పలు అంశాలు చర్చించి అనంతరం కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఉత్తరాంధ్ర కన్వీనర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ, గర్జన కార్యక్రమాన్ని ముస్లిం బీసీ ప్రజలంతా జయప్రదం చేయాలి అని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ రెహమాన్ (గాజువాక), ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి, తాడి దేముడు, ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఇబ్రహీం, ఆహ్వాన కమిటీ చైర్మన్ షేక్ ఖాన్, ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు షేక్ బాబ్జీ (నూతన అధ్యక్షుడు), రాజమండ్రికి చెందిన నేత షేక్ సుభాన్, ఉత్తరాంధ్రా వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 100 అంగన్వాడీ ఆయ పోస్టుల భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం

### -జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్



పాడేరు, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

అల్లూరి సీతారామరాజు జిల్లా ఫరిధిలో గల ఐసిడిఎస్ ప్రాజెక్టలు పాడేరు రంపచోడవరం డివిజన నందు పియం జనమన్ స్కీం లో కొత్త గా మం జురైన అంగన్వాడీ కేంద్రములలో ఆయాలు పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ భుదవరం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు 2024 డిసెంబర్ 20 నుండి డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారికి నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తు చేయదలచిన మహిళలు తప్పనిసరిగా పదోతరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని, ప్రధానంగా స్థానికంగా నివాసం కలిగి ఉండాలని వివాహిత స్త్రీ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. 2024 జూలై 1 నాటికి అభ్యర్థులు 21 సంవత్సరములు పూర్తి చేసి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. 21 సంవత్సరాల లోపు అభ్యర్థులు లభించని పక్షంలో 18 సంవత్సరాలు పూర్తయిన వారి దరఖాస్తులు పరిశీలించబడతాయని అయితే కేవలం ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు కేటాయించిన కేంద్రాలకే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంపికలో పదవ తరగతి ఉత్తీర్ణత 50 మార్కులు, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ /క్రిషి / ప్రీ స్కూల్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ ఇంటర్ మీడియట్ బోర్డు వారిచే లేదా గుర్తింపు పొందిన యూనివర్సిటీ ద్వారా పొందిన సర్టిఫికెట్ కలిగిన వారు లేదా ECE వర్కర్‌గా పనిచేయుచున్న వారికీ (ప్రైవేటు స్కూల్స్, కాన్వెంట్స్ పనిచేస్తున్నవారి దరఖాస్తులు పరిగణించబడవు) కలిగి ఉన్న అభ్యర్థులకు ఐదు మార్కులు, వితంతువులకు ఐదు మార్కులు, మైనర్ పిల్లలు కలిగి ఉన్న వితంతువులకు ఐదు మార్కులు, పూర్తి అనాధ, క్రెచ్ హోమ్, ప్రభుత్వ సంస్థలలో నివశించు సత్ప్రవర్తన సర్టిఫికెట్ కలిగిన వారికి 10 మార్కులు, అర్హత కలిగిన వికలాంగ వ్యక్తులకు ఐదు మార్కులు మౌఖిక పరీక్షకు 20 మార్కులు మొత్తం 100 మార్కులకు లెక్కించబడుతుంది అని తెలిపారు. మార్కుల ఆధారంగా పూర్తి పారదర్శకతతో నియామకాలు జరుగుతాయని ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని, వారి అర్హతలను, మార్కులను పరిశీలించి ఎంపిక చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. పూర్తి వివరములకొరకు సంబంధిత ఐసిడి ఎస్ నందు సంప్రదించగలరు అని తెలిపారు.

## పుట్టుకతో వచ్చే నేత్ర వ్యాధులపై బాలల హక్కుల కమిషన్ సమీక్ష

సీతమ్మపేట, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

పిల్లల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే పుట్టుకతో వచ్చే వివిధ నేత్ర వ్యాధులు వాటి నియంత్రణకు చేపడుతున్న చర్యలపై బుధవారం నగరంలోని డాక్టర్ రెడ్నం సూర్యప్రసాదరావు ప్రభుత్వ రీజినల్ ఐ ఆసుపత్రి వైద్యులతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సారధ్యాన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు గొండు సీతారాం పాల్గొన్నారు,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి,వైద్యులు వాణిశ్రీ,జి.ప్రేమలత,పి.ఎం.ఒ. ఉమాశ్రీనివాస్ లు హాజరవగా పుట్టుకతో వచ్చే శుక్లాల వ్యాధులతో గత రెండేళ్ల నుండి ఆసుపత్రికి వైద్యానికొచ్చే పిల్లల సంఖ్య ఎంత,ఈ రోగ నిర్ధారణకు కావాల్సిన ప్రత్యేక ల్యాబ్ లు అందుబాటులో ఉన్నాయా,గత మూడేళ్ళ నుండి ఎంత మంది పిల్లలకు శస్త్ర చికిత్సలు చేశారు,అనంతరం పిల్లల రెగ్యులర్ ఫాలోఅప్ లపై వివరాలను అడిగారు,రికార్డులను సీతారాం పరిశీలించారు, పిల్లలకు ప్రత్యేక ఓ.పి.కేంద్రం,అవసరమయ్యే శస్త్ర చికిత్సలకు ప్రత్యేక బెడ్లు,వార్డులును ఏర్పాటు చేశారా,అలాగే విస్తృత వ్యాప్తిలో ఉన్న రెటినో బ్లాస్టోమా కంటి క్యాన్సర్ కు ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయా,దీనిలో భాగంగా కీమో థెరపీ,రేడియో థెరపీ, లేజర్ థెరపీ వంటి వైద్య ప్రక్రియలు అందిస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. అలాగే పిల్లల కన్నీటి వాహిక అవరోధంగాగా భావించే టియర్ డక్ట్ వ్యాధిగ్రస్తులైన ఎంతమంది పిల్లలకు శస్త్ర చికిత్సలు చేశారు,వారి వివరాలపై అడిగి తెలుసుకున్నారు,హ్రస్వ దృష్టి లేదా సమీప దృష్టిగా పిలవబడే మయోపియా వ్యాధితో చికిత్స కోసం వస్తున్న పిల్లల సంఖ్య ఎంత,సెల్ ఫోన్లు,ఇతర సాంకేతిక ప్రభావం వల్ల సంభవించే సాధారణ,దీర్ఘ కాలిక నేత్ర వ్యాధులతో చికిత్సకోసం,శస్త్ర చికిత్సల కోసం వస్తున్న పిల్లల సంఖ్య ఎంత,నేత్రాలకు కొత్తగా సంభవిస్తున్న వ్యాధులను గుర్తించారా,అవి ఎన్ని రకాలుగా ఉన్నాయో సీతారాం అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ పిల్లలకు ప్రత్యేక ఓ.పి.కేంద్రం ఏర్పాటు,శస్త్ర చికిత్సల తరువాత బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ఐదు ప్రత్యేక బెడ్లు ఏర్పాటుతో పాటు రోగుల రద్దీ అధికంగా ఉండే సమయాల్లో పిల్లల వైద్యం కోసం నేత్ర వైద్యులను అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు,అలాగే సమీక్షలో వివిధ పిల్లల అంశాల్ని జిల్లా కలెక్టర్,రాష్ట్ర మెడికల్ డైరెక్టర్ దృష్టికి వివిధ సిఫారసులు చేయనున్నట్లు సీతారాం తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం ఆదేశాలతో నెల రోజుల్లోగా ప్రత్యేక ఓ.పి.విభాగం,పిల్లల కోసం ప్రత్యేకంగా 5 బెడ్లుతో వార్డ్ ను ఏర్పాటు చేసి వైద్య నిపుణ్ని,సిబ్బందిని అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడతామని అన్నారు,2023 వ సంవత్సరంలో తమ ఆసుపత్రిలో 4068 మంది పిల్లలకు వైద్యం అందించామని,214 మంది పిల్లలకు సదరం ధ్రువీకరణ పత్రాలు అందజేశామన్నారు,ప్రీ మెచ్యూరిటీ రెటీనోపతి వ్యాధిగల 173 మంది పిల్లలకు వైద్యం అందించామని,1189 మంది పిల్లలకు ప్రత్యేక వైద్యం అందించామని అన్నారు,2024 జనవరి 1 వ తేదీనుండి నేటి వరకు 3613 పిల్లలకు వైద్యం అందించామని,70 మంది పిల్లలకు సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేశామని,133 మంది పిల్లలకు రెటినోపతి వైద్యం అందజేశామని,1013 మంది పిల్లలకు ప్రత్యేక నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించినట్టు వెల్లడించారు,అలాగే జిల్లాలో ఉన్న 541 పాఠశాలల్లో వివిధ ఆసుపత్రుల సమన్వయంతో దాదాపు 54124 మంది విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించామని,మందులు అందించామని, కళ్ళజోళ్ళు అందించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలను పాటిస్తూ పిల్లల హక్కుల పరిరక్షణ,సంక్షేమానికి తాము కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్లు రమణ కుమారి,శ్రీలత,జిల్లా బాలల సంరక్షణ అధికారి లక్ష్మీ, ఐ.సి.పి.యు ప్రతినిధులు ఆనంద్,శకుంతల,ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ రాజకీయ కుట్ర

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డా. సీఎం మంగరాజు



విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

సుప్రీం కోర్టు 2004 సంవత్సరం లో ఎస్సీ లను ఎబిసిడి లుగా రాష్ట్ర పరిధిలో విభజించడం రాజ్యాంగ విరుద్ధమని తీర్పునిచ్చిందని, ఇప్పుడు అదే న్యాయస్థానం ఎస్సీ ఎస్టీ లను రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చునని తీర్పు ఇచ్చిందనిమాల మహానాడు జాతీయ అధ్యక్షులు డా. సీఎం మంగరాజు తెలిపారు బుధవారం ఆయన కలెక్టరేట్ లో వన్ మేన్ కమిషన్కు వినత పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇది రాజకీయ కుట్రగా భవిస్తున్నామన్నారు. హైదరాబాద్ లో జరిగిన మాదిగల సభలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని మాదిగలకు న్యాయం చేస్తానని, ఎస్సీ వర్గీకరణ చేయిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎస్సీ కులం లో వున్న 15% రిజిస్ట్రేషన్ ను 25% పెంచాలని, ఎస్టీ 7% రిజర్వేషన్ ను 10% పెంచాలన్నారు. ఎస్సీ లో మమ్ములను ఏ గ్రూప్ లలో పెట్టాలని కోరుతున్నామన్నారు. క్రిమిలేయర్‌ని అమలు పరచడానికి మేము వ్యతిరేకం అన్నారు.

## ఘనంగా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు

### -విశాఖలో అన్నదానం నిర్వహించిన ఆనంద్ యూత్ అసోషియేషన్ సభ్యులు




విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

కేంద్ర విమానయాన శాఖా మంత్రి ,ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలను ఆనంద్ గ్రూప్ సంస్థ ఏడు రాష్ట్రాల్లో అన్నదాన కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు.. అందులో భాగంగా విశాఖలోని ఆరిలోవ హెల్త్ సిటీలో ఆనంద్ గ్రూప్ చైర్మన్ ఆనంద్ కుమార్ యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆనంద్ గ్రూప్ చైర్మన్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తండ్రి ఎర్రన్నాయుడు ఆశసాధనకు చిన్న వయస్సులోనే రామ్మోహన్‌నాయుడు కృషిచేస్తున్నారని ఆయన కొనియాడారు. ఎంపీ రామ్మోహన్ నాయుడు పేరు మీద తెలుగు రెండు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, గోవా,మధ్యప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆయన తెలిపారు.. ఎంపీ రామ్మోహన్ నాయుడు మరిన్ని పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆనంద్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఒడిస్సా డిప్యూటీ సీఎం పర్యాటక కేంద్రాల సందర్శన



అరకులోయ, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

అంతర్రాష్ట్రం ఒడిస్సా డిప్యూటీ సీఎం ప్రవతి పరిదా ప్రముఖ పర్యాటక కేంద్రాలను బుధవారం సందర్శించారు.ఆంధ్రా ఊటీగా పేరొందిన అరకులోయ పరిసర అందాలను వీక్షించేందుకు అధికారికంగా ఈ ప్రాంతానికి హెలికాప్టర్లో విచ్చేసిన ఒడిస్సా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మొదటగా అరకులోయ మండల పరిధిలోని సుంకరమెట్ట కాఫీ తోటలను సందర్శించి కాఫీ దిగుబడిపై ఆరా తీశారు.కాఫీ సాగు చేసే విధానం,కాఫీ గింజల విక్రయాలు,ధరల గురించి కాఫీ అధికారులు, గిరిజన రైతులను ఆమె అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.అరకులోయ మండల కేంద్రంలో గల గిరిజన సంస్కృతి మ్యూజియంను సందర్శించి గిరిజన కళాకృతులను,అదేవిధంగా మ్యూజియం ఆవరణలో ఉన్న బోటు షికారు,దుకాణాల సముదాయాలను పరిశీలించారు.పెదలబుడుగిరి గ్రామాన్ని సందర్శించిన ఆమె పర్యాటకుల సౌకర్యార్థం అక్కడ ఏర్పాటు చేసిన వినోదపరితమైన కార్యక్రమాలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఈ పర్యాటక సందర్శిత ప్రాంతాల్లో విచ్చేసి ఆహ్లాదంగా గడుపుతున్న పర్యాటకుల ద్వారా లభ్యమవుతున్న ఆదాయ వనరులపై ఆమె ఆరా తీసారు.ఒడిస్సా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రవతి పరిధాకు హెలిపాడ్ వద్ద అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు స్వాగతం పలికారు. హెలికాప్టర్లో విచ్చేసిన ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతించి పర్యాటక కేంద్రాలకు సాగనంపారు.ఈ పర్యటనలో ఒడిస్సా రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, అల్లూరి సీతారామరాజు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



శృంగవరపుకోట, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని భూ సమస్యలు ఉన్నవారు వినతలు ఇవ్వాలని స్పెషల్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని తిమిడి గ్రామంలో తాసిల్దార్ అరుణ్ కుమారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామ పెద్ద, జనసేన నియోజకవర్గ నాయకుడు వబ్బిన సన్యాసి నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం లాండ్ టైటిలింగ్ యాక్టు పేరుతో చట్టవిరుద్ధంగా కొన్న భూములను భూస్వాములకు రెగ్యులర్ చేసేందుకు అక్రమంగా తెచ్చిన చట్టాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేసి ప్రజల భూములు ప్రజలకు చెందేలా లాండ్ టైటలింగ్ యాక్టుని రద్దు చేసింది అన్నారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు రెవెన్యూ సదస్సులు పెట్టి ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతారన్నారు.ఈ కార్యక్రమంలో. రీ సర్వే డిటి కీర్తన , డిటి భరత్, ఆర్ ఐ మనోజ్ కుమార్, వీఆర్వో రాంబాబు, అప్పలరాజు,సచివాలయం సర్వేయర్ పోతురాజు, ఎంపీటీసీ పదాల ధర్మ ,సర్పంచ్ త్రినాదమ్మ, వబ్బిన సతీష్, గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికంగానే అర్జీలు పరిష్కరించాలి

## ప్రతి సోమవారం మండల స్థాయిలో పి.జి.ఆర్.ఎస్




పార్వతీపురం, డిసెంబరు 18, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పి.జి.ఆర్.ఎస్) అందిన అర్జీలు స్థానికంగానే పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలు, గృహ నిర్మాణాలు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో పి.జి.ఆర్.ఎస్ విధిగానిర్వహించాలన్నారు. మండల స్థాయిలో పక్కాగా నిర్వహించాలని, సమస్యలు అచ్చటనే పరిష్కారం కావాలని ఆయన ఆదేశించారు. ప్రజల నుండి వస్తున్న అర్జీలను అశ్రద్ధ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజా పంపిణీ క్రింద వస్తున్న సరుకులు కూడా సక్రమంగా పంపిణీ చేయని డీలర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అక్రమాలకు పాల్పడిన డీలర్లను తొలగించాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే సదరం శిబిరాల వివరాలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, సంచులు కొరత లేకుండా చూడాలని ఆయన చెప్పారు.గృహ నిర్మాణంలో పనితీరు ఆధారంగా అధికారులకు గ్రేడ్ లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జియ్యమ్మవలన మండలంలో పిఎం జన్ మాన్ ప్రగతిలో వేగం లేకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. గృహ లే అవుట్ లు వద్ద అవసరం మేరకు బ్రిక్ యూనిట్లు మంజూరు చేయాలని ఆయన సూచించారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి నెల కనీసం ఐదు వందల ఇల్లు పూర్తి కావాలని ఆయన అన్నారు. పిఎం జన్ మాన్ ఇళ్లు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

# పిఎంఏవై 2.0 క్రింద ఇళ్ళ మంజూరుకు దరఖాస్తులు చేయవచ్చు




పార్వతీపురం మన్యం , డిశంబర్ 18, మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఏవై) పథకం క్రింద అర్హతగలవారు దరఖాస్తులు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గృహ నిర్మాణాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగి గతంలో ఇళ్ళు మంజూరు కానివారికి ఇళ్ళు మంజూరు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హతగల వారు గ్రామ సచివాలయం వద్ద ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు. ఈ పథకంలో నమోదు చేసుకోవడానికిభార్య, భర్తల సంతకము చేసిన ఆధార్ కార్డులు నకలు, రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీలు,బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ మొదటి పేజి జిరాక్స్ కాపీ,స్థలము అనుబంధ పత్రం లేదా స్థలము రిజిస్టర్ డాక్యుమెంట్, ఈ.సి, ఆదాయ ధ్రువపత్రం, కుల దృవీకరణ పత్రం, ప్రస్తుత ఇంటి స్థలం కెమెరా ఫోటో, తదితర డాక్యుమెంట్స్ అన్నిటిని జత చేయాలని వివరించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, గృహ నిర్మాణ సంస్థ ఇన్ ఛార్జ్ కార్యనిర్వహక ఇంజినీర్ వంశీ, డిఇ సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కాఫీ క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు



పార్వతీపురం మన్యం , డిసెంబరు 18, మేజర్ న్యూస్ : జిల్లాలో కాఫీ క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. పాచిపెంట మండలం శతాబి వద్ద కాఫీ క్లస్టర్ ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రాథమిక రంగాల శాఖల ప్రగతిపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొలం గట్లపై ఆదాయం సమకూరే అంతర పంటలు వేయాలని, వాటిపై రైతులకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. కూరగాయల విత్తనాలను రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉంచాలని, స్వయం సహాయక సంఘాల సభ్యులు ద్వారా చేపట్టాలని ఆయన ఆదేశించారు. జనవరి నుండి రైతు అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన అన్నారు. డ్రోన్ వినియోగంలో ముందంజలో ఉండాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. మహిళలు డ్రోన్ పైలట్ లుగా రావాలని, ప్రతి మండలంలో డ్రోన్ దిది లను గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. ఉద్యానవన పంటలులో 15 శాతం వృద్ధి ఉండాలని ఆయన స్పష్టం చేశారు.
ఆయిల్ పామ్ వంటి క్లస్టర్ లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. నిమ్మగడ్డి పెంపకం వలన రైతులకు ఆదాయం వస్తుందని ఆయన వివరించారు. రైతులకు ఆయా క్షేత్రాలను చూపించాలని, ప్రతి నెల నిమ్మగడ్డి పెంపకందారుల సంఖ్య పెంచాలని ఆయన అన్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డులకు (పి.కె.సి.సి) రుణాలు మంజూరు చేయాలని ఆయన ఆదేశించారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో కేజ్ కల్చర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. మత్స్య ఉత్పాదక సంస్థ (ఎఫ్ పి ఓ) ద్వారా మత్స్య ఆహార యూనిట్లు ఏర్పాటుకు యోచించాలని ఆయన అన్నారు. నగర వనం, నగర వాటిక అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా అటవీ అధికారిని ఆదేశించారు.

# పిఎంఏవై ఇళ్లు మంజూరుకు పేర్లు నమోదు చేసుకోవాలి

**హౌసింగ్ ఏఈ అఖిల్ నాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ భాస్కరరావులు...**

**సచివాలయంలో ధ్రువీకరణ పత్రాలుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు ఏఈ అఖిల్ నాయుడు**



గరుగుబిల్లి, డిసెంబర్ 18, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద ఇళ్ళు కావలసినవారు గ్రామ సచివాల యాల్లో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వంగపండు అఖిల్ నాయుడు తెలిపారు. మండల కేంద్రంలోని గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో బుధవారం వర్క్ ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావుతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇల్లు మంజూరుకు సంబంధించి అవస రమైన ధ్రువీకరణ పత్రాలను సమ ర్పించాలని పేర్కొన్నారు. ఈమేరకు భార్య భర్తలు సంతకం చేసిన ఆధార్ కార్డులు నకలు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు, బ్యాంక్ అకౌంట్ పాసు పుస్తకం మొదట పేజీ జిరాక్స్ కాపీ, స్థలం అనుబంధ పత్రము లేదా స్థలము యొక్క రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఈసీ, ఆదాయ ధ్రువ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ప్రస్తుతం ఇంటి స్థలము యొక్క ఫోటోతోపాటు దరఖాస్తు తదితర ధ్రువీకరణ పత్రాల అన్నిటిని నాలుగు బి ఫారంకు జతచేయాలని వివరిం చారు. ఈమేరకు కేంద్ర పట్టణ వ్యవ హారాలు మరియు గృహ నిర్మాణ విభాగం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఏఈ అఖిల్ నాయుడు తెలియజేశారు. ఇల్లు మంజూరుకు సంబంధించి విధిగా సచివాలయంలో పైన తెలియజేసిన ధృవీకరణ పత్రాల తో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈసమావేశంలో మండ ల గృహా నిర్మాణశాఖ వర్క్ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావు వున్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన మరో గిరిజన విద్యా కుసుమం

**గిరిజన విద్యార్థులు మృతి చెందుతున్న బాధ్యత రహితంగా ఉన్న గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి**

**తక్షణమే స్పందించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్**




పార్వతీపురం, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ : అనారోగ్యం తో మృతి చెందిన గిరిజన బాలుడు కుటుంబానికి న్యాయం చేయాలనీ ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవికుమార్డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుమ్మ లక్ష్మీపురం మండలంలో మరో గిరిజన బాలుడు అనారోగ్యంతో మృతి చెందిన ఘటన తెలిసిందే అని అన్నారు.గిరిజన ఆశ్రమం పాఠశాల విద్యార్థులు మరణాలు జరుగుతున్నప్పటికీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మొదటి సంతకం ఏఎన్ఎం పోస్టుల పైన పెట్టినప్పటికీ ఇంతవరకు ఒక్క పోస్టు కూడా భర్తీ చేయకపోవడం మెరుగైన భోజనం మెరుగైన వైద్యం అందక విద్యార్థులు మృతి చెందుతున్నారని ఆరోపించారు. విద్యార్థులు మరణానికి ప్రభుత్వమే కారణమని అన్నారు.తక్షణమే మృతిచెందిన విద్యార్థులకు కుటుంబానికి 15 లక్షలు రూపాయిలు ఎక్స్ గ్రేషియా అందించాలని కోరారు.లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి కార్యాలయానికి ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న పెదిరెడ్డి చిట్టిబాబు

పాయకరావుపేట డిసెంబర్ 18 మేజర్ న్యూస్: పాయకరావుపేట మండలం వెంకటనగరం గ్రామానికి చెందిన మెరుగు మణికి హెూమ్ మినిస్టర్



వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో బొంది కాశీ విశ్వనాథ్, చిక్కాల శ్రీను,పల్లా విలియం కేరి,వంకా హరి,వంకా శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి జన్మదిన వేడుకలు






పాయకరావుపేట డిసెంబర్ 18 మేజర్ న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి జన్మదిన వేడుకలు గుంటపల్లి గ్రామంలో ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. జనసైనికులు, అభిమానులు సమక్షంలో గెడ్డం బుజ్జి కేక్ కట్ చేశారు.గజమాల,పూల కిరీటం,శాలువాలతో గెడ్డం బుజ్జిని అభిమానులు ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ,జిల్లా స్థాయి నాయకులు,జనసైనికులు, కూటమి నేతలు పెద్ద సంఖ్యలో గెడ్డం బుజ్జి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# గ్రామీణాభివృద్ధిపై రెండవ విడత శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**ఎంపీడీవో జి పైడితల్లి... పల్లెల అభివృద్ధికి పగడ్బందీ ప్రణాళికలు... ఎంపీడీవో పైడితల్లి**

**గ్రామీణ అభివృద్ధిపై సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ**

గరుగుబిల్లి, డిసెంబర్ 18, మేజర్ న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం రాష్ట్రీ య గ్రామ స్వరాజ్య అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణాభి వృద్ధిపై బుధవారం రెండవ విడత గ్రామపంచాయతీ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు, నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమ%శీ% ప్రారంభమైంది. ఈసందర్భంగా శిక్షణ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు , అధికారులు సమన్వయంతో, గ్రామాలభివృద్ధిపై ప్రణాళికలు తయారు చేయాలని కోరారు. అదేవిధంగా దేశాభివృద్ధి గ్రామీణ అభివృద్ధిపైన, అదే విధ%శీ%గా గ్రామీణ అభివృద్ధి పల్లె ప్రజల ఆర్థిక అభివృద్ధి పైన ఆధారపడి ఉంటుందన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా పంచాయ తీలకు ఆదాయం సమకూర్చుకో వాలని పేర్కొన్నారు. గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం దోహదం చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని ఎంపీడీవో పైడితల్లి తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాల రావు, గ్రామపంచాయతీ సర్పంచులు బొంతాడ మహేశ్వరరావు (మహేష్ ), బోను చంద్రినాయుడు, ముడిలి దుర్గాప్రసాదరావు, ఎంపీడీవో కార్యాలయం పరిపాలన అధికారి నాలి అర్జునరావు, సీనియర్ సహాయకులు రవిరాంప్రసాద్, ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్, వెలుగు ఏపిఎం పెద్దిరెడ్ల అప్పలనాయుడు, కార్యాలయ టైపిస్ట్ బెంకిలి శ్రీనివాసరావు, పంచా యతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# రైతులు అప్రమత్తంగా ఉండాలి

**-ఏవో కొల్లి తిరుపతిరావు**

పాచిపెంట, డిసెంబర్ 18, మేజర్ న్యూస్: రెండు రోజులపాటు వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున రైతుల అప్రమత్తంగా ఉండాలని, వరి కోతలు వాయిదా వేసుకోవాలని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. మండలంలో చెరుకుపల్లి, అమ్మ వలస గ్రామాలలో వరి నూర్పులను పరిశీలించి రెండు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు జారీ చేశారు. వరి కోతలు వాయిదా వేసుకోవాలని, కోతలు కోసిన వరి కుప్పలును కప్పుకోవాలని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, రానున్న వర్షాలపై రైతులకు జాగ్రత్తలు తెలియజేయాలని సూచించారు. వరి కోసిన ధాన్యం రోడ్లపై ఉండకూడదని, అత్యవసర పరిస్థితులలో ప్రభుత్వం ద్వారా వచ్చిన 20 టార్పలిన్ లను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా ధాన్యం నిలవలు ఉన్నట్లయితే వెంటనే ట్రక్ షీట్లు చేసి మిల్లులకు పంపించాలని సూచించారు. మొక్కజొన్న పంటకు నీరు పోయేందుకు సదుపాయం కల్పించాలని రైతులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్ కృష్ణ పాల్గొన్నారు.



# సపక్ తక్రా జాతీయ స్థాయి పోటీలకు జిల్లా విద్యార్థులు



విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ :డెసెంబర్ 20 నుండి 26వ తేదీ వరకు కేరళలోజరగుతున్న 27వ జాతీయ స్థాయి స సబ్ జూనియర్ బాలికల పోటీలకు కె.జి.బి.వి గంట్యాడ పాఠశాలలో చదువుతున్న కుమ్మరి అశ్విని (9వతరగతి), గండిమాని పవిత్ర (9వ తరగతి) విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి ఈనెల 15 వనుండి 19వ తేదీ వరకు ఉరవకొండ లో శిక్షణ శిబిరంనిర్వహిస్తారు. వీరిని ఒలంపిక్ అద్యక్ష కార్యదర్శులు గురాన అయ్యలు, సీ.హెచ్ వేణుగోపాలరావులు , సపక్ తక్రా సెక్రటరీ ఎంటి రాజేష్, సైక్లింగ్ అధ్యక్షులు ఎం.ఎస్ .ఎన్ . రాజు, పి.ఇ.టి. పి.భవాని,పి.డి. సీత అభినందిం చారు. పతకాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

# గార్రాజు చీపురుపల్లిలో గనుల అక్రమ తవ్వకాలపై విజిలెన్స్ తనిఖీలు

రాజాం, మేజర్ న్యూస్ : డిసెంబర్18 :- ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి బి. ప్రసాదరావు గారికి మాంగనీస్ ఖనిజంను అక్రమముగా త్రవ్వి రవాణా చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు విజయనగరం జిల్లా, రాజాం మండలం లోని గార్రాజు చీపురుపల్లి గ్రామం వద్ద విజిలెన్స్ అధికారులు, సిబ్బంది , విజయనగరం జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారులు మరియు రాజాం మండల రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా ఆకస్మిక తనికీలు చేయగా ఆ ప్రదేశంలో అక్రమ మైనింగ్ చేస్తూ ప్రోక్లైనర్ తో త్రవ్వి ట్రాక్టర్ తో రవాణా



చేస్తుండగా అదికారులు ప్రోక్లైనర్ మరియు మాంగనీస్ తో నిండి ఉన్న ట్రాక్టర్ ను పట్టుకోని సీజ్ చేయడం జరిగింది. దీనికి కారకులు అయిన చింతగుంటి డిల్లేశ్వరరావు, తోట జోషఫ్ మరియు బురాడ సురేశ్ లపై క్రిమినల్ కేసు రాజం పట్టణ పోలీసు స్టేషన్ నందు నమోదు చేపించడం జరిగింది. ఈ తనిఖిలలో విజిలెన్స్ అదికారులు అయిన డి. సతీశ్ కుమార్ సి.ఐ. ఎం. సురేశ్ కుమార్ ఏ.జి. విజయనగరం జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులు అయిన సి. మోహనరావు డి.డి. ఎస్. రాంబాబు ఆర్.ఐ. మరియు స్టానికి గ్రామ రెవెన్యూ అదికారులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి అయిన ప్రసాదరావు గారు మాట్లాడుతూ మాంగనీస్ ఖనిజాన్ని ఎవరైనా అక్రమముగా త్రవ్వడం గాని, రవాణా చేస్తున్న వారిపైన నిరంతరంగా నిఘా పెడుతున్నామని, అక్రమాలకు పాల్పడితే వారిపైన క్రిమినల్ కేసు లు నమోదుచేస్తాము అని తెలియచేసినారు.

# నూర్పు చేపట్టిన ధాన్య సురక్షిత ప్రదేశానికి తరలించాలి

**తుఫానుపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**మండల వ్యవసాయశాఖ అదికారి రేగిడి విజయభారతి**

**ధాన్యం బస్తాలను సమీపంలోని మిల్లులకు తరలించాలి**

**రైతులు వరిపంట నూర్పులు నిలుపుదల చేయాలి**

గరుగుబిల్లి, డిసెంబర్ 18, మేజర్ న్యూస్: బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం తడవకుండా రైతులు తగు ఏర్పాట్లు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయభారతి అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించి రైతులకు తగు సూచనలు సలహాలు అంద జేశారు. అనంతరం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ధాన్య%శీ%ను తక్షణమే సమీపంలోని రైస్ మిల్లులకు తరలిం చాలని సూచించారు. అదే విధంగా రైతులు వరి పంట నూర్పులను వాయిదా వేసుకోవాలని ఈసంద ర్భంగా ఏవో విజయభారతి కోరారు. అదేవిధంగా కోసిన వరి పంటలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించడం, లేదా కుప్పలు వేయాలని పేర్కొన్నారు. రైతుసేవా కేంద్రాలకు సంబంధించిన అగ్రికల్చర్ అసిస్టెంట్లు గ్రామాల్లో రైతులను అప్రమత్తం చేయాలన్నారు. ఇప్పటికే నూర్పులు చేపట్టిన ధాన్య%శీ%ను సురక్షిత ప్రాంతాలకు తరలించేం దుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తుఫాను తగ్గేంత వరకు రైతులు వ్యవసాయ పనులను వాయిదా వేసుకోవాలని కోరారు. మండల పరిధిలోని ఆయా గ్రామా ల్లోని రైతులు తయారుచేసిన ధాన్యం బస్తాలను సమీపంలోని మిల్లులకు తరలించేలా తగు చర్యలు చేపడు తున్నామని ఏవో విజయభారతి పేర్కొన్నారు.



# మెగా జాబ్ మేళా గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి "సత్యప్రసాద్"

నక్కపల్లి:(మెజార్ న్యూస్ ): ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గంలోని ఉద్యోగాల కల్పనే ద్యేయంగా ఈనెల 28వ తేదీ (శనివారం) నాడు నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గోడ పత్రికను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆవిష్కరించారు. నక్కపల్లి మండలం సారిపల్లపాలెం వద్ద ఉన్న హోం మంత్రి వంగలపూడి అనిత ఇంటికి వచ్చిన ఆయన ముందుగా పార్టీ నాయకులను కలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర , రెవెన్యు మంత్రి అనగాని సత్యప్రసాద్ గోడ పత్రికను ఆవిష్కరించి జాబ్ మేళా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగానే సత్య ప్రసాద్ మాట్లాడుతూ నక్కపల్లి మండలానికి మంచి భవిష్యత్తు ఉందని, రానున్న కాలంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందబోతుందని, అందుకోసం హోం మంత్రి అనితమ్మ కష్టపడుతున్నారని చెప్పారు. నక్కపల్లి మండలం అభివృద్ధి విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లతోపాటు కూటమి ప్రభుత్వం, ఎంపీ సీఎం రమేష్ లు కష్టపడి పని చేస్తున్నారని చెప్పారు. హోమ్ మంత్రి వంగలపూడి అనితమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సుమారు 50కి పైగా కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాకు వస్తున్నాయని. పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్టు తెలియజేసారు. ఈ మెగా జాబ్ మేళాకు




హాజరయ్యే అభ్యర్థులు సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రత్యేక క్యూఆర్ కోడ్ కూడా స్కిల్ డెవలప్మెంట్ వారు అందుబాటులో ఉంచారని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గం లో ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేసే ఈ జాబు మేళాకు పెద్ద ఎత్తున నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రధానంగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి పార్టీ నాయకులు విలియం కేరి దార్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

# తుఫాను హెచ్చరికలు నేపథ్యంలో వరికోతలు వాయిదా వేసుకోవాలి



నెల్లిమర్ల, డిసెంబరు 18, మేజర్ న్యూస్: తుఫాను హెచ్చరికలు నేపథ్యంలో రైతులు వరి కోతలు, నూర్పులు వాయిదా వేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ కోటేశ్వరరావు సూచించారు. నెల్లిమర్ల మండలంలోని కొండవెలగాడ, చంద్రంపేట పొలాలను మండల వ్యవసాయ అధికారి ఎం పూర్ణిమతో కలిసి బుధవారం పరిశీలించారు. కోసిన వరిని తక్షణమే కుప్పలు వేసుకోవాలని, నూర్పు చేసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. పొలాల్లో నీరు బయటకు పోవడానికి కాలువులు ద్వారా బాటలు వేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎఇ ఓ టి హేమమహేష్, విఎఎ వేణు బాబు, వసంత, రైతులు పాల్గొన్నారు.

# విజయనగరంలో హీరోయిన్ శ్రీ లీల సందడి

**కొత్తగా నిర్మించిన ది చెన్నయ్ షాపింగ్ మాల్ ని ప్రారంభం చేసిన శ్రీ లీల... శ్రీ లీలని చూసేందుకు భారీగా తరలివచ్చిన ప్రజలు....**

విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ : తన రాక సందర్భంగా తరలివచ్చిన విజయనగరం ప్రజలు ఆదరణ మర్చిపోలేనిది అని ప్రముఖ సినిమా హీరోయిన్ శ్రీ లీల తెలిపారు.

విజయనగరం లో నూతనంగా నిర్మించిన ది చెన్నయ్ షాపింగ్ మాల్ ను ఆమె బుధవారం స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతిరాజు తో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఇరువురు వస్త్ర దుకాణం లోని స్త్రీలు, పురుషులు, కిడ్స్ వెర్ పరిశీలించారు. అనంతరం డైమండ్, బంగారు ఆభరణాలు వైరటిలు పరిశీలించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ది చెన్నయ్ షాపింగ్ మాల్ ఓపినింగ్ కి విజయనగరం రావడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు. చెన్నయ్ షాపింగ్ మాల్ అన్ని వర్గాలు వారికి అనుకూలమైన ధరల్లో దొరికే వస్త్ర శ్రేణి అందుబాటులో ఉంది అని తెలిపారు. ముఖ్యంగా డైమండ్,బంగారు నగలు కలెక్షన్స్ చాలా బాగున్నాయి అని తెలిపారు. తనకి షాపింగ్ అంటే చాలా ఇష్టం అని తెలిపారు. ఎక్కువగా చీరలను



ఇష్టపడతాను అని తెలిపారు. ప్రస్తుతం తాను రాబిన్ హుడ్ సినిమాలో నటిస్తున్నాను అని, ఈ సినిమా లో తన పాత్ర విభిన్నంగా ఉంటుంది అని తెలిపారు. విభిన్నమైన పాత్రలు చేయాలి అని ఎప్పటినుండో ప్రయత్నం చేస్తున్నాను అని, భవిష్యత్ లో అలాంటి పాత్రలు ద్వారా అందరినీ ఆకట్టుకుంటాను అని తెలిపారు. అతి చిన్న వయసులో మంచి క్రేజ్ ఉన్న హీరోలుతో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు మాట్లాడుతూ విజయనగరం లో షాపింగ్ మాల్ ప్రారంభం చేసి, ఇక్కడ ఉన్న ఐదు వందలు మందికి ఉపాధి ఇవ్వడం మంచి విషయం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ద్వారా కొత్త కొత్త పరిశ్రమలు రావడం తో పాటు రాష్ట్రం అభివృద్ధి కూడా చెందాలి అనే లక్ష్యం తో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. రానున్న పండగ రోజుల్లో విజయనగరం జిల్లా ప్రజలు షాపింగ్ మాల్ సందర్శించి కొనుగోలు చేయాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో వస్త్ర దుకాణం యజమానులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# రక్తదానం చేసిన యువత

నెల్లిమర్ల, డిసెంబరు 18, మేజర్ న్యూస్:నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 20 మంది




యువత రక్తదానం చేశారు. కానిస్టేబుల్ పతివాడ రాంబాబు కుమారుడు జస్విత్ కార్తీక్ నాయుడు స్మారకార్థం ఈ శిబిరాన్ని నిర్వహించారు. మిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో టిడిపి నాయకులు పతివాడ గోవిందరావు, జన సైనికులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు..

నక్కపల్లి, (మెజార్ న్యూస్) రెవిన్యూ పరమైన సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రెవెన్యూ సంస్థలను అన్ని రెవెన్యూ గ్రామాల పరిధిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సదస్సులో వచ్చిన సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి తెలిపారు. మండలంలోని డిఎల్ పురం గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఏ విధమైన రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయి అనేది వివరించారు. ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ సర్వేనెంబర్ 85 కు సంబంధించి పూర్తిస్థాయిలో సర్వే చేసి అనుభవదారులకు పరిహారం అందజేయాలని వినతి పత్రం అందజేశారు. ఎన్నో సంవత్సరాలుగా 85 సర్వే నెంబర్లు వ్యవసాయ కూలీలు అనుభవంలో ఉన్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో సర్పంచ్ కిల్లాడ కృష్ణ, ఎంపీటీసీ కొండ్రకాసులు, సర్వే సత్తిబాబు, ఆర్ఐ కన్నబాబు, వీఆర్వో తో పాటు పలువురు ఉన్నారు.



# గ్రామీణాభివృద్ధి పై శిక్షణా కార్యక్రమం

**ఎంపీడీవో ఎం ఉషారాణి.. గ్రామీణ అభివృద్ధిపై సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ**

మునగపాక డిసెంబర్ 19, మేజర్ న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం రాష్ట్రీ య గ్రామ స్వరాజ్య అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణాభి వృద్ధిపై బుధవారం రెండవ విడత గ్రామపంచాయతీ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు, నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమ%శీ% నిర్వహించారు, ఈసందర్భంగా శిక్షణ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఎం ఉషారాణి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు , అధికారులు సమన్వయంతో, గ్రామాలభివృద్ధిపై ప్రణాళికలు తయారు చేయాలని కోరారు. అదేవిధంగా దేశాభివృద్ధి గ్రామీణ అభివృద్ధిపైన, అదే విధగా గ్రామీణ అభివృద్ధి పల్లె ప్రజల ఆర్థిక అభివృద్ధి పైన ఆధారపడి ఉంటుందన్నారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా పంచాయ తీలకు ఆదాయం సమకూర్చుకో వాలని పేర్కొన్నారు. తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ






సమగ్ర అభివృద్ధి కోసం దోహదం చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు,మండల ఈ ఓ పి ఆర్ డి సోమరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ మానస, జేఈ ఎం న్ గులాం ,,ఎంపీడీవో కార్యాలయం పరిపాలన అధికారి ప్రసాద్, సర్పంచులు దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, దాసరి అప్పారావు, ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు,బి శెట్టి గంగ అప్పలనాయుడు, కర్రీ పెద్దబ్బాయి, చదరం నాయుడు, దొడ్డి సూరప్పారావు, పంచా యతీ కార్యదర్శులు , రెవెన్యూ విఆర్వోలు, సర్వేయర్లు, వైద్య సిబ్బంది,డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి




నెల్లిమర్ల, డిసెంబరు 18, మేజర్ న్యూస్: రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సుదర్శనరావు, కాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అంబల్ల అప్పలనాయుడు సూచించారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో బుధవారం నిర్వహించిన సదస్సులో గ్రామస్తుల నుంచి తహశీల్దార్ సుదర్శనరావు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సుల్లో గడువులోగా అర్జీలను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ కె రాజు, ఆర్ఐ వేణుగోపాల్, స్థానిక నాయకులు రెడ్డి నారాయణరావు, రెడ్డి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



నక్కపల్లి, డిసెంబరు 18, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మూడవరోజు బుధవారం ఉదయం కొండపైన మూలవిరాట్ కు కొండ దిగున గల ఆలయంలోనూ నిత్య కార్యక్రమములు ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో యధావిధిగా జరిగాయి. అనంతరం శ్రీ స్వామివారి ఉత్సవమూర్తులను ఇత్తడి సప్పరం వాహనం పైన గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తులను పల్లకిలోనూ అధిష్టింపచేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. తర్వాత గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద తిరుప్పావై లోని ఓంగి ఉలగలంద ఉత్తమన్ పేర్పాడి పాశురంతో మూడవ పాశురంతో అమ్మవారికి ప్రత్యేక నీరాజన మంత్ర పుష్పములు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి ప్రసాద వినియోగము నిర్వహించారు.

# పల్లపు ఆనందపురం లో రెవెన్యూ సదస్సు

మునగపాక మేజర్ న్యూస్ 19 : మండలంలో పల్లపు ఆనందపురం గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ శేషుబాబు అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది, ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తాసిల్దార్ శేషుబాబు మాట్లాడుతూ రైతుల




భూమి విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు ఉన్నా, పేర్లు తేడా ఉన్నా ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకొని రైతులు సద్వినియంపర్చుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రీవెంకట సత్యనారాయణ ( పెద్ద అబ్బాయి) ఎంపిటిసి కర్రీ సంజీవిని, వీఆర్వో చదరం మురళి, గ్రామ కార్యదర్శి గోపి, సచివాలయ సర్వేయర్ ఎస్ ధనరాజ్, జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు కర్రి కేశవ, వాడ్రపల్లి వీఆర్ఏ చిన్న, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న కొత్తూరు సెక్షన్ కార్యాలయంలో సిజిఅర్ఎఫ్

**సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక**

అనకాపల్లి, డిసెంబర్ 18, మేజర్ న్యూస్: మీ ప్రాంత అపరిష్కృత విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నట్లుయితే, ఆ సమస్యల పరిష్కారం కొరకు నెలకొల్పబడిన విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక (సిజిఅర్ఎఫ్)ను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఈపీడీసీఎల్ కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 21వ తేదిన ఉదయం 10:30 గంటలకు కశింకోట సబ్-డివిజన్, కొత్తూరు సెక్షన్ కార్యాలయం పరిధిలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నందు నిర్వహించడం జరుగుతుందని విశ్రాంత న్యాయమూర్తి, సిజిఅర్ఎఫ్ చైర్మెన్ అయినటువంటి బి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో వినియోగదారులు ఎటువంటి అపరిష్కృత విద్యుత్ సమస్యలను అయిన పరిష్కారించుకోవచ్చని అన్నారు, అలాగే ప్రజలు పరిసర ప్రాంతంలోని విద్యుత్ సమస్యలు ఉనట్లుయితే ఆ సమస్యలను సిజిఅర్ఎఫ్ చైర్మెన్ దృష్టిలోకి తీసుకొని వచ్చి పరిష్కారించుకోవాలని ఆయన వివరించారు.

## మరణించినా....ఆయన నేత్రాలు సజీవం



చీపురుపల్లి డిసెంబర్ 18 మేజర్ న్యూస్: పట్టణంలోని జి అగ్రహారానికి చెందిన లంకమల్ల ఆది బాబు(84) విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి



అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. గతంలో చీపురుపల్లికి చెందిన మానవీహిత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా స్వచ్ఛంద అవయవ దానాలు కార్యక్రమం పైన అవగాహన కల్పించిన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బి వి గోవిందరాజులు నింపిన స్ఫూర్తితో తన మరణానంతరం నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకుని రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ బి. వి గోవింద రాజులు, రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు లకు ఆదిబాబు మరణ వార్తను తెలియజేసారు. ఇదే క్రమంలో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెకీషియన్ పూతి సుజాత, సహాయకులు నంది ఉమ శంకర్ ద్వారా అతని కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్యాలయానికి అందజేశారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన, చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని ఈ సందర్భంగా బీవీ గోవిందరాజులు అన్నారు. అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మరణ అనంతరం స్వచ్ఛందంగా నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 78426 99321 నంబరుకు కాల్ చేయాలని ఈ సందర్భంగా గోవిందరాజులు కోరారు.

## ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలి



పాయకరావుపేట డిసెంబర్ 18 మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నియోజకవర్గ ఇంచార్జ్ గంపల చినరాజు ఆధ్వర్యంలో విశాఖపట్నం వచ్చిన ఏకసభ్య కమిషన్ ప్రతినిధి రాజీవ్ రంజాన్ మిశ్రాకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముంజులూరి దుర్గాప్రసాద్, కుందూరు కుమారు,గంపల సుబ్బారావు,బొడ్డపాటి వీరస్వామి,కే.చంటిబాబు, జి.ఆనంద్, కొమ్ముకూరి కృష్ణ,పెదపూడి స్వామియ్య తదితరులు పాల్గొన్నారు.

# వారానికి ఒక రోజే ఏ.ఈ విధులకు హాజరు.!

## ఏపిఈపిడిసియల్ ఏ.ఈ పై వినియోగ దారుల ఆరోపణ.!



మెరకముడిదాం డిసెంబర్ 19 మేజర్ న్యూస్. మెరకముడిదాం మండల

ఏపిఈపిడిసియల్ ఏ.ఈ రమేష్ విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల రైతులు, వినియోగదారులు నుంచి పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. అత్యవసర విభాగం కిందకు వచ్చిన విద్యుత్ శాఖకు కు సంబంధించిన ఏ.ఈ ఇలా విధులు పట్ల నిర్లక్ష్యం వహించడంతో పలు విమర్శలు వస్తున్నాయి. ఆయన వారానికి ఒకే రోజు మాత్రమే విధులు కు హాజరు అవుతున్నట్లు, మిగిలిన రోజులు డ్యూటీ కి గైర్హాజర్ అవుతున్నట్లు కొందరు వినియోగదారులు పిర్యాదు చేసారు. ఈ విషయ మై కొందరు వినియోగదారులు ఏ.ఈ విధులకు గైర్హాజర్ అయిన ఫోటోలు ను మేజర్ న్యూస్ కు12 గంటలు ప్రాంతం లో పంపించారు. దీనిపై వెళ్లి పరిశీలించగా ఏ. ఈ ఆఫీసులో లేరు. ఖాళీ కుర్చీ కనబడింది. ఏ.ఈ రమేష్ వివరణ: ఈ విషయం పై ఏ.ఈ రమేష్ ను వివరణ అడుగగా ఏ.ఈ ఉద్యోగం అన్నది ఆఫీసులో కూర్చున్న ఉద్యోగం కాదన్నారు. డ్యూటీలో భాగంగా ఏ సమయంలో ఎక్కడ ఉంటామో తెలియదన్నారు. విజయనగరం, చీపురుపల్లిలో జరిగే మీటింగులకు, మండలం లో ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెళ్లాలని అలాంటప్పుడు మాత్రమే ఆఫీసుకు రావడం లేదని మిగిలిన టైమ్ ఆఫీసులోనే ఉంటున్నట్లు తెలిపారు.

ఏ.ఈ మాటల్లో వాస్తవం లేదు: పిర్యాదు దారులు...

ఇదిలా ఉండగా ఏపిఈపిడిసియల్ ఏ. ఈ రమేష్ మాటల్లో వాస్తవం లేదని , ఆయన డ్యూటీకి వస్తున్నది వారానికి ఒక్క రోజు మాత్రమే నని అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు విచారణ జరిపిస్తే ఆధారాలు తో సహా నిరూపిస్తామని పిర్యాదుదారులు ముక్తకంఠంతో తెలుపుతున్నారు.

# ఘనంగా కామ్రేడ్ మాకిరెడ్డి రాజబాబు 26వ వర్ధంతి



## సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

గొలుగొండ మేజర్ న్యూస్ :ఉద్యమ నేత కామ్రేడ్ మేక సూరిబాబు స్ఫూర్తితో యువజన రంగాల నుండి భారత కమ్యూనిస్టు పార్టీ జెండా పట్టుకుని అనేక భూ పోరాటాలు ప్రజా సమస్యల పైన పోరాటాలు చేసిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ మాకిరెడ్డి రాజబాబు అని భారత కమ్యూనిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు బుధవారం చోద్యం జంక్షన్లో మాకిరెడ్డి రాజబాబు స్తూపం వద్ద 26వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు మేధావులు ఆలోచనతో రానున్న రోజుల్లో కేంద్రం లో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ సంపద అప్పులు ఊపులో పెట్టి జిమిలి ఎన్నికల వల్ల దేశ ప్రజలందరికీ ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు బిజెపి ప్రభుత్వ పాలనలో కార్పొరేట్ సంస్థలకు చేయూతనివ్వడం తప్ప ప్రభుత్వ రంగ సంస్థలు పరిశ్రమలు పెట్టి వాటిని కాపాడాలని ఉద్దేశం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఏమాత్రం లేదని విమర్శించారు. మతాల పైన కులాల పైన రాజకీయాలు శిక్షలు పెట్టడమే లక్ష్యంగా చేసుకొని పదవులు పొందుతున్నారన్నారు తప్పితే అధికారంలో ఉన్నామని ప్రశ్నించే వాళ్ళపై కేసులు బనాయించడం తప్ప మరి ఏ ఆలోచన మాత్రం లేదని అన్నారు. దేశంలో ఇదే రకంగా కొనసాగితే ఎర్రజెండా పక్షాన దశలవారీగా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు మేక సత్యనారాయణ శివలంక కొండలరావు జి రాధాకృష్ణ మేక భాస్కరరావు ఇరవాడ దేముడు నానాజీ కొయ్యూరు జడ్పిటిసి వార నూకరాజు వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ (బాబ్జి) పోతల సత్యనారాయణ మాకిరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### తాసిల్దార్ పి శ్రీనివాసరావు



గొలుగొండ మేజర్ న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ పీ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన గొలుగొండలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు అనేది లేకుండా చేసేందుకే రాష్ట్ర కూటమీ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తద్వారా గ్రామాల్లో ఎటువంటి భూ సమస్యలు లేకుండా అవుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకట చైన్లు మాజీ సర్పంచ్ పారే పల్లి నాగేశ్వరరావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లెట్టుకుర్తి రమేష్ మాజీ సర్పంచ్ కొమరోలు చిట్టిబాబు మాజీ వైస్ సర్పంచ్ రాయపరెడ్డి రాము మండల తెలుగు ఉపాధ్యక్షులు గండేపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## సమస్య విన్నారు... పరిష్కారానికి భరోసాఇచ్చారు

### నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర టిడిపి కార్యలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు మంచి స్పందన కనిపించింది ప్రాంతాలకు చెందిన మహిళలు, నిరుద్యోగ, యువత,పెద్దలు అధిక సంఖ్యలో హాజరై వినతలు సమర్పించారు ప్రతి ఒక్కరి సమస్య క్షుణ్ణంగా ఆలకించి సంబంధిత అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కొన్ని సమస్యలను అక్కడికి అక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు.

## జగనన్న పుట్టినరోజు సందర్భంగా

# రక్తదాన శిబిరం ఏర్పాటు




### జడ్పిటిసి సుర్ల వెంకట గిరిబాబు

గొలుగొండ మేజర్ న్యూస్. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఈ నెల 21న మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గొలుగొండలో రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్ను పార్టీ నాయకులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి గిరిబాబు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం జగన్మోహన్ రెడ్డి పై అభిమానాన్ని చాటుకునేందుకే కాకుండా అత్యవసరంగా రక్తం అవసరమైన వారికి సేవ చేసేందుకు కూడా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు గత పది సంవత్సరాలుగా గ్రామాల్లో ఎవరికైనా రక్తం అవసరమైనప్పుడు మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ వద్ద కోపంలో తీసుకొని ఉపయోగించుకునే వారిమని గుర్తు చేశారు. దానిలో భాగంగానే ఈ నెల




21న జరిగే రక్తదాన శిబిరాన్ని కూడా జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## గెడ్డం బుజ్జి పుట్టినరోజు సందర్భంగా

# మెగా బ్లడ్ క్యాంప్



పాయకరావుపేట డిసెంబర్ 18 మేజర్ న్యూస్ : జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి పుట్టినరోజు పురస్కరించుకొని జనసేన పార్టీ పాయకరావుపేట పట్టణ అధ్యక్షుడు ఆచంట దొర,జనసేన పార్టీ మండల కార్యదర్శి కర్రి బాబురావు,శివలంక నాగమల్లి,పొట్నూరి రాంబాబు, సురాకాసుల శ్రీను,సాదు శ్రీను,వంగలపూడి గౌరీ తదితరులు గెడ్డం బుజ్జి కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గుంటపల్లి గ్రామంలో బుజ్జి నివాసంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో వీరు పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు.అనంతరం గెడ్డం బుజ్జి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ క్యాంప్ లో పాల్గొన్నారు.

# గురుకులంలో త్రిబుల్ ఐటీ

చీపురుపల్లి డిసెంబర్ 18 మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు వచ్చే విద్యా సంవత్సరం నుండి త్రిబుల్ ఐటీ విద్యా అందనుందని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎ రాణి శ్రీ తెలిపారు.



బుధవారం తనను కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడారు. బాలికలకు సంబంధించిన ట్రిపుల్ ఐటి తరగతులు నిర్వహణకు ఇప్పటికే అనుమతులు మంజూర య్యాయన్నారు. నిర్వహణకు సంబంధించి ఆదేశాలు రావాల్సి ఉందని చెప్పారు. ప్రస్తుతం పాఠశాలలో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సుమారు 600 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తుండగా అదనంగా త్రిబుల్ ఐటీ మంజూరు కావడం విద్యార్థులకు మంచి అవకాశం లభించిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులంతా ఉపయోగించుకొని వచ్చే ఏడాది జూన్ నాటికి త్రిబుల్ ఐటీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల కానున్నదని ఆమె తెలిపారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం విద్యార్థులు ఉన్న సంఖ్యకు తరగతి గదులు సరిపోతున్నప్పటికీ అదనంగా త్రిబుల్ ఐటీ తరగతులు నిర్వహణకు సుమారు నాలుగు గదులు అవసరం కానున్నాయని ఇప్పటికే ప్రభుత్వానికి సంబంధిత నివేదికను అందజేశామని చెప్పారు.

# వచ్చే రెండు రోజులు వరి కోతలు వాయిదా వేసుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారి రంగాచారి



అనకాపల్లి, డిసెంబర్ 18, మేజర్ న్యూస్: మండలం లోని మార్టూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధ వారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి రంగాచారి మాట్లాడుతూ తుఫాను ప్రభావం వల్ల రాబోయే రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిందని కనుక రైతులందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రైతులు పనలను కుప్పలుగా వేసుకోవాలని, సాధ్యమైనంతవరకు కుప్పలపై తార్పాల్సిన్లను కప్పుకోవాలని, కోతలను రెండు రోజులు వాయిదా వేసుకోవాలని అన్నారు. దీనిద్వారా తుఫాను ప్రభావం నుంచి తప్పించుకొనవచ్చును మండలంలో ఇప్పటివరకు ఈ సంవత్సరం సాగుచేసిన 2508 హెక్టార్లకు 1519 హెక్టార్లు వరి కోతలు జరిగాయని, ఇందులో 158 హెక్టార్లు పనల మీద ఉన్నట్లుగా గుర్తించమని, సాధ్యమైనంత వరకు కుప్పలు పెట్టుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. 1361 హెక్టార్లలో పంటను కోసి కుప్పలుగా పెట్టుకోవడం జరిగిందని, మండలంలోని మిగతా రైతులు ఈ రెండు రోజులు వరి కోతలు ఆపినట్లైతే తుఫాను ప్రభావం నుండి తప్పించుకోవచ్చని తెలిపారు. పనలు తడిచినట్లయితే కుప్ప పెట్టే ముందు దానిలో గళ్ళుఉప్పు కలిపి పెట్టినట్లయితే గింజ రంగు మారకుండా మొలకలు ఎత్తుకుండా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్టూరు వ్యవసాయ సహాయకులు దుర్గాప్రసాద్, రైతులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు, ఇతర వ్యవసాయ అధికారులు అందరూ కూడా క్షేత్ర సందర్శనం చేసి రైతులకు సూచనలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## అవార్డులు ఎస్పీ చేతులు మీద అధికారులు, సిబ్బందికి అందజేయత

సీతానగరం/పార్వతిపురం. : 2021, 2022 సంవత్సరంలో ప్రతిష్టాత్మక డి.జి.పి డిస్క్ కమెండేషన్ అవార్డు, యాంత్రిక సురక్ష సేవా పతకాలని పొందిన అధికారులు,సిబ్బందిని అభినందించి జిల్లా పోలీస్ కార్యాలయంలో వారికి మెడల్స్ ను ,ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021, 2022 సం., గాను ప్రతిష్టాత్మక డి.జి.పి డిస్క్ కమెండేషన్ అవార్డు (బ్రాంజ్ మెడల్), యాంత్రిక సురక్ష సేవా పతకాలని పొందిన పోలీస్ అధికారులకి,సిబ్బందికి కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, 'దిశ', శాంతిభద్రతల విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబర చిన అధికారులకు, సిబ్బందికి ప్రతి ఏటా కమెండేషన్ అవార్డులు ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా విధి నిర్వహణ లో అత్యుత్తమ పనితీరు కనబరచిన వారికీ యాంత్రిక సురక్ష సేవా పతకాలని అంద జేయడం జరుగుతుందని తెలియజేసారు. మున్ముందు ఇదే ప్రతిభ కనబరుస్తూ, అంకితభావంతో పనిచేస్తూ మరిన్ని అవార్డులు పొందాల న్నారు.ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటుగా ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బీ సిఐ రంగనాథం,ఆర్ఐ లు నాయుడు,శ్రీరాములు గార్లు పాల్గొని అవార్డు గ్రహీతలని అభినందించారు.



## జీవీఎంసీ జోనల్ కమిషనర్‌తో కల్సి అభివృద్ధి పనులను పరిశీలిచిన డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్

అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ డిసెంబర్ 18: జీవీఎంసీ 46వ వార్డు పరిధి మధుసూదన్ నగర్ 1,2ఏరియా లోను అలానే వార్డులో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులనుబుధవారం జీవీఎంసీ జోనల్ కమిషనర్ జి రాము తో కల్సి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ వార్డులో పర్యటించి పరిశీలించారు. వార్డులో ఇంకా మిగతా



జరగని అభివృద్ధి పనులను, చేయాల్సిన అభివృద్ధి పనులను జోనల్ కమిషనర్ జి రాము తో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ చర్చించారు. వార్డులో శానిటేషన్ పనులు ఏ విదంగా జరుగతున్నవి కుడా పరిశీలించారు. ఈ మేరకు వార్డులో ప్రజలు నుంచి వార్డు సమస్యల పై వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో వాటర్ సప్లై డి ఈ, వార్డు సెక్షన్ ఏఈ ఉమహేశ్వర రావు, వర్క్ ఇన్స్పెక్టర్ నరేష్, సచివాలయ సిబ్బంది కే చిన్న, కే ఈశ్వరావు, కే లావణ్య, రామారావు, విజయలక్ష్మి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కౌమార బాలికల జీవితాల బాగు మనందరి బాధ్యత.!

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి: భాస్కరరావు.! బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మించాలి: పీఓ రాజేశ్వరి.!

మెరకముడిదాం డిసెంబర్ 18 మేజర్ న్యూస్. కౌమార దశలో ఉన్న బాల బాలికల జీవితాలపై చెడు ప్రభావం చూపకుండా వారిని సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని మెరకముడిదాం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. భాస్కరరావు అన్నారు. బుధవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో మండల స్థాయి కిషోర్ వికాసం పై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్ల నుండి 19 ఏళ్ల వరకు బడి బయట పిల్లలను గుర్తించి వారిని గ్రూపులుగా ఏర్పాటు చేయాలన్నారు. వీటిపై చర్చించి ఎలాంటి కార్యక్రమాలు చేయాలో వారికి నేర్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కౌమర దశలో ఉన్న వారికి పథకాలు





కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. బాల్యవివాహాలు తదితర అంశాలపై వీరికి పూర్తి అవగాహన ఉండేలా వారిని తయారు చేయాలన్నారు. కౌమార బాల బాలికలు జీవితాలు పై వారు సన్మార్గంలో నడిచేందుకు మరియు వారు తీసుకునే నిర్ణయాలపై ఎంపీడీవో భాస్కరరావు వివరించారు. స్త్రీ సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారిని ఎం. రాజేశ్వరి ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ, బాల్య వివాహాల రహిత సమాజాన్ని నిర్మించడమే మనందరి కర్తవ్యం అని అన్నారు దీనికి అందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు తాడ్డి.శ్రీదేవి, జయలక్ష్మి, నాగమణి మంగల తో పాటు మండల స్థాయి అధికారులు, వీఆర్వోలు, కార్యదర్శులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగనవాడి కార్యకర్తలు, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ

వి మాడుగుల. మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బండారు సత్యనారాయణమూర్తి స్థానిక శాసనసభ్యులు చేతుల మీదుగా షేక్ సుల్తాన్ అనే వ్యక్తికి 3 37 779 లక్షల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే



అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అద్దిపల్లి జగ్గారావు ఎక్స్ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు మండల ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు టౌన్ పార్ట్ అధ్యక్షుడు రంజిత్ వర్మ నియోజవర్గం మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ కింతలి టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు మజ్జి బాబ్జి జనసేన మండల పార్టీ అధ్యక్షులు శివాజీ ప్రధాన కార్యదర్శి అచ్యుతరావు టిడిపి జనసేన కూటమి నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## డిసెంబర్ 24 నా నేషనల్ కన్స్యూమర్స్ డే ప్రముఖులకు ఆహ్వానం

సీతమ్మ ధార డిసెంబర్ 18 (మేజర్ న్యూస్ ): ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తరుపున డిసెంబర్ 24 నేషనల్ కన్స్యూమర్ రైట్స్ డే సందర్భంగా





సింధూర ఫంక్షన్ హాల్ భారీగా సెలెబ్రేషన్స్ ఏర్పాటులు జరుగుతున్నాయి ఈ సందర్భంగా ఈ రోజు మన ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధులుగా కమీషనర్ ఆఫ్ పోలీస్ సంఖబ్రత భగ్ కి మరియు కన్స్యూమర్ జడ్జెస్ కమిషన్ 1 తనూజా రెడ్డికి, కమిషన్ 2 వెంకటేశ్వరికి ఆహ్వాన పత్రిక ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో నేషనల్ చైర్మన్ డాక్టర్ ఆర్.సాయి రమేష్, సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ దాడి సత్యనారాయణ, నేషనల్ జాయింట్ సెక్రటరీ పి.శ్రీనివాస్ రాజు, అప్ స్టేట్ కో ఆర్డినేటర్ ఎమ్.శంకర్, విశాఖపట్నం చైర్మన్ డాక్టర్ వై.అర్చన, జాయింట్ సెక్రటరీ కె.శాంతి మరియు టీ. ఎన్. సి. ఆర్. సి సభ్యులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ ధ్రువపత్రాలు పంపిణి

విజయనగరం టౌన్, డిసెంబరు 18, మేజర్ న్యూస్: ఆర్య వైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరు నెలలు కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ధ్రువపత్రాలను పంపిణి చేశారు. బుధవారం ఉల్లి వీధి ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో శిక్షణ పూర్తయిన 45మంది మహిళలకు ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బలభద్రుని చెన్నయశెట్టి(నానాజీ)మాట్లాడుతూ 26 సంవత్సరాలనుండి మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. దూర ప్రాంతాలనుండి వచ్చిన విద్యార్థుల కోసం ఉచిత హాస్టల్ నిర్వహిస్తున్నట్లు, ప్రతిభ చూపిస్తున్న విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం చేయుట, పేద వైశ్య మహిళలకు వివాహం జరిపించుటకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చులు సమకూర్చడం చేస్తున్నట్లు ఇలా అనేక సేవాకార్యక్రమాలు సంఘం ద్వారా చేపడుతున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కుట్టు శిక్షకురాలు శారద, సంఘం కార్యదర్శి పేర్ల సీతారామయ్యశెట్టి, కోశాధికారి కందుల సంతోష్, ఏడుకొండలు, వజ్రపు కృష్ణారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి కి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా పనిచేయాలి

పార్వతీపురం,పాలకొండ,డిసెంబర్18, మేజర్ న్యూస్ : ఎమ్. సింగుపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయపార్వతి బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లో అందిస్తున్న వైద్య సేవలు,పనితీరుపై ఆరా తీసి రోగుల ఆరోగ్య తనిఖీ వివరాలు ఓపి రికార్డులో పరిశీలించారు. వ్యాక్సిన్ నిల్వలు పరిశీలించి టీకా కార్యక్రమం నిర్వహణ తీరుపై అడిగి తెలుసుకున్నారు. ఐఎల్ఆర్, బ్యాటరీ పనితీరు గమనించారు.అత్యవసర మందులు,కుక్కకాటు, పాముకాటు



ఇంజక్షన్ల లభ్యత పరిశీలించారు. కాన్పులు రిజిస్టర్ పరిశీలించి పీహెచ్సీ ప్రసవాలు మెరుగు పడాలన్నారు.వార్డు,ల్యాబ్,లేబర్ రూం పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా కార్యాచరణ చేసి,ప్రగతి నివేదికలు పురోగతి సాధించాలని ఆదేశించారు.సాయంత్రం,రాత్రి వేళల్లో షిఫ్ట్ డ్యూటీ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందజేయడంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. రవికుమార్,డెమో యోగీశ్వరరెడ్డి,ఈఓ రామారావు,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రెవిన్యూ సదస్సుల్లో 600 దరఖాస్తులు: తహశీల్దార్




చీపురుపల్లి డిసెంబర్18 మేజర్ న్యూస్: రెవిన్యూ సదస్సుల్లో ఇప్పటివరకు 600 దరఖాస్తులు రైతుల వద్ద నుంచి స్వీకరించామని తహశీల్దార్ ఎన్ రాజారావు తెలిపారు. రైతు సంక్షేమం ప్రదాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మీ భూమి మీ హక్కు నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా బుధవారం మండలంలోని చిన నడిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ప్రజల భూములకు రక్షణ కల్పించే విధంగా ల్యాండ్ గ్రాఫీయింగ్ యాక్ట్ 2024ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. దీనిలో భాగంగానే గ్రామ సదస్సులు నిర్వహించి గ్రామాల వారిగా భూ సమస్యల పై రైతుల నుండి ఫిర్యాదును స్వీకరిస్తున్నామన్నారు. భూ సమస్య పై బాధిత రైతులు ప్రభుత్వం చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేపడతామన్నారు. భూమి కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్యలు వంటి తేడాలు ఏమైనా ఉంటే ఈ గ్రామ సభల్లో రైతులు ఫిర్యాదు చేయాలని కోరారు. రీ సర్వేల కారణంగా రికార్డులో నమోదైన తప్పులు, కబ్జాలు కారణంగా కోల్పోయిన భూములు, అసైన్డ్ భూములు, చుక్కల భూములను కూడా ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా ఫిర్యాదు స్వీకరించి పరిష్కార మార్గం చూపుతామన్నారు. మండలంలో ఇప్పటివరకు గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా 600 లకు పైగా వినతులు రైతుల నుంచి స్వీకరించామన్నారు. ఫిర్యాదులను పరిశీలించి మండల స్థాయిలో పరిష్కారించే సమస్యలను పరిష్కరించి జిల్లాస్థాయిలో పరిష్కరించదగినవి ఉన్నతాధికారు లకు నివేదిస్తామని ఆయన వివరించారు. ఈ సదస్సులో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్, వీఆర్వో అప్పారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రైతులు కోసం రెవిన్యూ సదస్సులు: ఎమ్మార్వో అజూ రఫీ జాన్.!

### సమస్యల పరిష్కారం కోసం కృషి.!

మెరకముడిదాం డిసెంబర్ 18 మేజర్ న్యూస్. గ్రామాల్లో దీర్ఘకాలికంగా ఉన్న రైతు సమస్యలు పరిష్కారం కోసమే రైతు సదస్సులు నిర్వహిస్తున్నామని మండలం రెవెన్యూ అధికారి అజూ రఫీ జాన్ అన్నారు.రెవిన్యూ సదస్సుల లో బాగంగా బుధవారం బైరిపురం,చెల్లాపురం గ్రామాల్లో ఎమ్మార్వో ఆధ్వర్యంలో రైతు రెవిన్యూ సదస్సులు జరిగాయి. చెల్లాపురం ముందుగా ఎమ్మార్వో అజు రఫీ జాన్ గ్రామ రైతులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సదస్సులో ఎమ్మార్వో మాట్లాడుతూ భూ సమస్యలపై రైతులుకు సంభందించి, భూములు సరిహద్దులు చూపాలన్నా, పట్టాదారు పాస్ పుస్తకం కావాలన్నా, బౌండరీలు ఫిక్స్ చేయాలన్నా, ఇలా రైతులకు సంబంధించిన ఏ సమస్య పైనా అయినా దరఖాస్తులు చేసుకోవచ్చునని అన్నారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను అంశాల వారీగా పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఎవరైనా సాగుబడి చేసి ఆ భూమి హక్కులు వేరొకరికి ఉన్నట్లయితే త్వరలో జరగనున్న భూ సర్వేలో సాగు దారుణికి ప్రభుత్వ నిభందనలుకు అనుగుణంగా భూ హక్కులు దఖలు పర్చడం జరుగుతున్నారు. ఈ సదస్సులో వచ్చిన దరఖాస్తులను మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాగమణి, ఆన్ లైన్ చేసి రైతు ఫిర్యాధులకు రసీదులును అందజేశారు. ఈ సదస్సులో మండల సర్వేయర్ శంకర్రావు, విఆర్ఓ శ్రీనివాస రావు, వీఆర్ఏ భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.






## లక్ష్మీపురం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహణ

సీతానగరం డిసెంబర్ 18 మేజర్ న్యూస్: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం నాడు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. ప్రజలకు సంకల్పం అనే



కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యల కోసం అవగాహన కల్పించి, యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడటానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు ప్రస్తుతంసమాజంలో పెరిగి పోతున్న సైబర్ నేరాల కోసం అవగాహన కలిపించి వాటి బారిన పడకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. రోడ్డు ప్రమాదలకోసం అవగాహనా కలిపించి ప్రతి ఒక్కరు విధిగా హెల్మట్ ధరించాలని, రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పర్యటనకు స్థల పరిశీలన: జిల్లా కలెక్టర్

పార్వతీపురం రూరల్ డిసెంబర్ 18 (మేజర్ న్యూస్): రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ మన్యం జిల్లా పర్యటన లో భాగంగా ముందస్తుగా స్థల పరిశీలన చేపట్టారు. బుధవారం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తో కలిసి ఎస్పీ మాధవరెడ్డి వెంకంపేట గ్రామ శివారు వై జంక్షన్ లో గల సుమారు పది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్థలాన్ని చూశారు. ఇదివరకే మన్యం జిల్లాలో కురుపాం ఏజెన్సీలో పవన్ కళ్యాణ్ పర్యటన రద్దయిన సంగతి తెలిసిందే. జిల్లా పర్యటన అధికారికంగా ఖరారు కాన ప్పటికీ అధికార యంత్రంగా మాత్రం యుద్ధ ప్రాతిపదికన స్థల పరిశ్రమతో పాటు రూట్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నారు. సాలూరు నియోజకవర్గం మీదుగా పార్వతీపురం మన్యం జిల్లాలో పవన్ కళ్యాణ్ పర్యటన ఉండనున్నట్లు సమాచారం. ఎందుకు సంబంధించి రోడ్డు మార్గాన్ని కూడా ఎస్పీతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అయితే డిప్యూటీ సీఎం పర్యటనలో భాగంగా నేరుగా ఆయన హెలికాప్టర్ ద్వారా సభాస్థలికి చేరుకుంటారో లేదా రోడ్డు మార్గం ద్వారా మైదానానికి వస్తారన్న సంగతి ప్రశ్నార్థకంగా ఉంది. సభా స్థలాన్ని పరిశీలించిన అధికార బృందంలో ఆర్డీవో హేమలతతో పాటు వివిధ శాఖల అధికారులు రూరల్ సిఐ గోవిందరావు ఎస్సై సంతోషి తదితరులు ఉన్నారు.



## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### - ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ బాబ్జి

నెల్లిమర్ల, డిసెంబరు18, మేజర్ న్యూస్:యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్.వి.వి.ఎన్. బాబ్జి రావు పిలుపునిచ్చారు. బుధవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. నార్కోటిక్స్ చట్టాలు కఠినంగా ఉన్నాయన్నారు. ప్రపంచంలోని కఠినమైన చట్టాల్లో ఇదొకటని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసలు కావొద్దన్నారు. మంచి స్నేహితులతోనే మెలగాలన్నారు. ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ బి.శ్రీనాధుడు మాట్లాడుతూ ఇతర దేశాలతో పోల్చి చూస్తే.. భారత్ లోనే యువత ఎక్కువగా ఉందన్నారు. యువత నైపుణ్యంతో ముందడుగు వేస్తే దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. దేశంలో ప్రతి లక్ష మందికి తమిళనాడులో 2500 మంది యువత చెడు అలవాట్లకు గురవుతున్నారని, మన రాష్ట్రంలో 41 మందిగా ఉందని గణాంకాలు చెబుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, ఎక్సైజ్ సిఐ జె.జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



### ఏరియా ఆసుపత్రిను 150 పడకల నుండి 200 పడకల

# విస్తరణకు కమిటీ నిర్ణయం

**ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి నిత్యము కృషి చేస్తా... స్పీకర్ అయ్యన్నపాత్రుడు...**





నర్సీపట్నం డిసెంబర్ 18 మేజర్ న్యూస్ :నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు నడుం బిగించారు ఈరోజు జరిగిన. అభివృద్ధి కమిటీ సమావేశంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు 150 పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా విస్తరించేందుకు కమిటీ నిర్ణయం తీసుకుంది తెలిపారు. అందుకు అనుమతులు కొరకు కృషి చేస్తానని స్పీకర్ తెలిపారు.సమావేశంలో డి.సి.హెచ్.ఎస్. శ్రీనివాస్, ఆర్డిఓ వి.వి. రమణ, మునిసిపల్ కమిషనర్ జె. సురేంద్ర, సూపరింటెండెంట్ డాక్టర్ సుధాశారద, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఆసుపత్రి అభివృద్ధి కోసం నిధుల సేకరణకు సహకారం అందించనున్నట్లు స్పీకర్ హామీ ఇచ్చారు. ప్రతి నెల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు.గత ఐదు సంవత్సరాల్లో ప్రైవేట్ హాస్పిటళ్లకు రోగులను రిఫర్ చేసిన వివరాలు ఎందుకు రిఫర్ చేయవలసి వచ్చిందో కారణాలతో రిపోర్టు సమర్పించాలని స్పీకర్ ఆదేశించారు.కొత్తగా కట్టిన భవనానికి సోలార్ సిస్టమ్ ఏర్పాటుకు కమిటీ నిర్ణయం తీసుకుంది అని అన్నారు.శానిటేషన్, రోగులకు.అందించే భోజనం నాణ్యతగా అందించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.డాక్టర్లకు ఉన్న క్వార్టర్స్ భవనాలను మరమ్మతులు చేసి వాడుకలోకి తీసుకురావాలని, ఇందుకు రూ. 15 లక్షల నిధుల కేటాయింపు కు తొడ్పాటు చేస్తానని స్పీకర్ హామీ ఇచ్చారురిపేర్ లో ఉన్న అంబులెన్సును తక్షణమే మరమ్మతు చేయాలని కమిటీ నిర్ణయించింది. అనకాపల్లి ఎంపీ కొత్త అంబులెన్సుల ఏర్పాటు హామీ ఇచ్చారని స్పీకర్ గారు తెలిపారు.సి.టి. స్కాన్ అవసరాన్ని డాక్టర్లు సూచించగా, దీని ఏర్పాటుకు రూ. 2.5 కోట్లు ఖర్చు అవుతుందని డి.సి.హెచ్.ఎస్. శ్రీనివాస్ వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధుల కోసం ఎన్ఆర్ఐలు, ప్రభుత్వం సహకారం కొరకు స్పీకర్ అయ్యన్న గారు కృషి చేస్తానని తెలిపారు. రోగుల బెడ్స్‌పై వారంలో ఏడు రోజుల పాటు ప్రతి రోజూ కొత్త రంగు బెడ్‌షీట్స్ ఉపయోగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీని ఖర్చును అంచనా వేయాలని స్పీకర్ ఆసుపత్రి సిబ్బందికి సూచించారు.అన్న క్యాంటీన్‌లో ఉదయం టిఫిన్‌తో పాటు రెండు పూటల భోజనం అందుబాటులో ఉంటుందని, రోగులతో వచ్చిన సహాయకులు కూడా ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు.అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అందిస్తున్న సహాయ సహకార్యాలకు స్పీకర్ గారు ధన్యవాదాలు తెలిపారు.సి.ఎస్.ఆర్ గ్రాంట్ల ద్వారా అనకాపల్లి, నర్సీపట్నం ఆసుపత్రుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ప్రాంతంలో ఉన్న ఎన్ఆర్ఐలు ఆసుపత్రి అభివృద్ధికి నిధులు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రి పరికరాల కోసం అవసరమైన నిధులను అందించనున్నట్లు స్పీకర్ హామీ ఇచ్చారు.

## ఘనంగా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు

**- విశాఖ ఆరిలోవ లో అన్నదానం నిర్వహించిన ఆనంద్ యూత్ అసోషియేషన్**

ఆరిలోవ, డిసెంబర్ 18 (మేజర్ న్యూస్): కేంద్ర విమానయాన శాఖా మంత్రి ,ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలను ఆనంద్ గ్రూప్ సంస్థ ఏడు రాష్ట్రాల్లో అన్నదాన కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా విశాఖలోని ఆరిలోవ హెల్త్ సిటీలో ఆనంద్ గ్రూప్ చైర్మన్ ఆనంద్ కుమార్ యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ గ్రూప్ చైర్మన్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తండ్రి ఎర్రన్నాయుడు ఆశసాధనకు చిన్న వయస్సులోనే రామ్మోహన్‌నాయుడు



కృషిచేస్తున్నారని ఆయన కొనియాడారు. ఎంపీ రామ్మోహన్ నాయుడు పేరు మీద తెలుగు రెండు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, గోవా,మధ్యప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆయన తెలిపారు.. ఎంపీ రామ్మోహన్ నాయుడు మరిన్ని పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆనంద్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మేధా మెడికేర్ హాస్పిటల్ ప్రారంభం

**నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



పార్వతీపురం, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ : పార్వతీపురం పట్టణం బైపాస్ రోడ్ లో బుధవారం మేధా మెడికేర్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రారంభించారు. చిన్న పట్టణాల్లో ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం అందుకు కృషి చేస్తున్న ఈ ప్రాంత వైద్యులు అభినందనీయులని ఎమ్మెల్యే అన్నారు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఈ సేవలు అందుబాటులో ఉండేలా మారుమూల ప్రాంతాలకు వైద్య సేవలు విస్తరించేలా వైద్యులు కృషి చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వహకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## డ్వాక్రా సభ్యులు గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

నెల్లిమర్ల, డిసెంబరు 18, మేజర్ న్యూస్:
డ్వాక్రా సభ్యులు గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఎపిఎం సురేష్ కోరారు. నెల్లిమర్ల వెలుగు కార్యాలయంలో జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, సెర్ప్ సంయుక్తంగా బుధవారం గ్రామైఖ్య సంఘాల సభ్యులకు విజన్ బిల్డింగ్ పై శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి టిఓటిలు కెల్ల ఉమామహేశ్వరరావు, ఎల్ పద్మ రిసోర్స్ పర్సన్ లుగా వ్యవహరించారు. డ్వాక్రా గ్రూపుల సభ్యులు, సంఘాలు, గ్రామపంచాయతీ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో మహిళలకు బలమైన సంస్థలను నిర్మించడం ద్వారా పేదరికాన్ని తగ్గించొచ్చన్నారు. కార్యక్రమంలో డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

### భూ సమస్యలు పరిష్కారం దిశగా

## రెవెన్యూ సదస్సు

**ఎమ్మార్వో కోరాడ శ్రీనివాసరావు వెల్లడి**

మెంటాడ 18: భూ సమస్యలు పరిష్కారం చేయడం కొరకు ప్రభుత్వం భూ సదస్సులను ప్రవేశపెట్టిందని ఎమ్మార్వో కోరాడ శ్రీనివాసరావు అన్నారు మండలంలోని కొండ లింగాల వలస గ్రామంలో గ్రామ సర్పంచ్ పాడి వరహాలమ్మ, ఎంపీటీసీ గుమ్మడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగినది గజంగుడ్డి వలస .శిల వలస గ్రామాలకు చెందిన రైతులు తమ భూమి సమస్యలను పరిష్కరించాలని ఐదుగురు రైతులు కోరారు ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ పది




గ్రామ పంచాయతీల నుండి ఇప్పటివరకు 112 వినతులు వచ్చాయని కొన్ని సమస్యలను గ్రామ సభలోనే పరిష్కారం చేయడం జరిగిందని కొన్నింటిని పరిష్కారం చేయడం కొరకు సమయం పడుతుందని అన్నారు ఇప్పటివరకు భూమి కొరకు వన్ బీ లు .వెబ్ లాండ్. చెరువుల ఆక్రమణ వంటి సమస్యలు సదస్సులో రైతులు వెల్లడించారని ఒకొక్కటి పరిష్కారం చేయడం జరుగుతూ వస్తుందని ఎమ్మార్వో తెలిపారులు రెవెన్యూ సదస్సులు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వాటిని రైతులు సద్విని చేసుకోవాలని ప్రతి ఒక్క రైతు ఈ సదస్సులో పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ మండల సర్వేయర్ తో పాటు ఆయా గ్రామాల వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## 12 వార్డు లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**

ఆరిలోవ, డిసెంబర్ 18 (మేజర్ న్యూస్ ): జీవీఎంసీ, 12వ వార్డు సూర్య తేజ నగర్ లో విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సుమారు 54 లక్షల జీవీఎంసీ నిధులతో రిటైనింగ్ వాల్, కాలువలు, డ్రైనేజీలు పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, వార్డు అధ్యక్షులు గాడి సత్యం, టిడిపి నాయకులు ఒ మ్మి పోలరావు, పోతన రెడ్డి, రామన్, మద్దిల రాజశేఖర్, సూర్య తేజ నగర్ గ్రామ సభ్యులు బ్రహ్మం, నాగరాజు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులు అప్రమత్తం కావాలి

**సకాలంలో ధాన్యాన్ని మిల్లుకు చేర్చుకోవాలి.. జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు**



దత్తిరాజేరు (మేజర్ న్యూస్): బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం వలన రానున్న రెండు రోజులు వర్షాలు కురిసే ఆకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.టి రామారావు రైతులకు సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మండలంలో పెదమానాపురం గ్రామంలో వరి నూర్పులు చేపడుతున్న రైతులతో మాట్లాడారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో రానున్న రెండు రోజులు పంట నూర్పులు వాయిదా వేసుకోవాలని, అలాగే కల్లాల్లో ఉన్న ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు చేరవేయాలన్నారు. ఒకవేళ కళ్ళాల్లో ధాన్యం నిలిచిపోయి ఉంటే టార్పాలిన్లు కప్పి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతు భరోసా కేంద్రంలో తార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని అవసరమైన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులకు అక్నాలెడ్జ్మెంట్ ఇచ్చి వాడుకున్న తర్వాత తిరిగి వ్యవసాయ సహాయకులకు అందజేయాలన్నారు. పెసర మొక్కజొన్న, మినుము పంట వివరాలను విధిగా నమోదు చేయాలని వ్యవసాయ సహాయకులు గణపతికి ఆదేశించారు. అనంతరం విలేకరులుతో మాట్లాడుతూ జిల్లాలో 97,360 హెక్టార్లో వరి సాగు చేపట్టగా ఇప్పటికీ 95745 హెక్టార్లలో సుమారు 98 శాతం వరి కోతలు పూర్తయ్యాయన్నారు. 39 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి వస్తుందన్నారు. సుమారు 45% నూర్పులు చేపట్టగా మరో 53,800 హెక్టార్లలో వరి కుప్పలు ఉన్నాయని అన్నారు. తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో వెయ్యి టార్పాలిన్లు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ మహారాజన్, వ్యవసాయ అధికారిణి అనురాధ, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు గాడి అప్పలనాయుడు పలువురు రైతులు పాల్గొన్నారు.

# కెనడాలో గాజువాక యువకుడు మృతి

**-మృతదేహం భారతదేశానికి వచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని వినతి -తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే**



గాజువాక ,మేజర్ న్యూస్: కెనడా దేశంలో కాల్గరీ లో ఉన్న సదరన్ అల్బెర్టా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ ఏ ఐ టి) కాలేజీలో ఎం ఎస్ చదవడానికి వెళ్లిన గాజువాక చట్టివానిపాలెంకు చెందిన పిల్లి ఫణి కుమార్ డిసెంబర్ 14వ తేదీన ఆయన ఉంటున్న గదిలో చనిపోయారు. కెనడాలో ఎంఎస్ చదవడానికి గాజువాక ప్రాంతానికి చెందిన ఫణి కుమార్ 2024 ఆగస్టు నెలలో వెళ్ళాడు. డిసెంబర్ 14 ఉదయం తనతో పాటు గదిలో ఉంటున్న వ్యక్తి ఫణి కుమార్ మరణించినట్లు ఫోన్ ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు షాకు గురవడంతో చట్టివాని పాలెం ప్రాంతమంతా విషాదఛాయలు అల్లుకున్నాయి.తండ్రి పిల్లి నాగ ప్రసాద్ కుమారుడు మృతదేహాన్ని కెనడా నుంచి భారతదేశానికి తీసుకుని రావడానికి సహకరించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అభ్యర్థించగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఢిల్లీలో ఉన్న విశాఖ ఎంపీ భరత్ తో మాట్లాడి ఫణి కుమార్ వివరాలను ఈమెయిల్ ద్వారా పంపించారు.అనంతరం ఎంపీ భరత్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఫణి కుమార్ తల్లిదండ్రులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. తమ కుమారుడి మృతదేహాన్ని భారతదేశానికి వచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకొని ఫణి కుమార్ మృతదేహం స్వగ్రామం వచ్చే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని తల్లిదండ్రులు ప్రాధేయ పడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## గ్రామ పంచాయతీల పరిపాలనలో మీరు కీలకమే: ఎండిఓ సీతారామరాజు

నక్కపల్లి, మేజర్ న్యూస్:గ్రామ పంచాయతీల అభివృద్ధి విషయంలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న ప్రతి ఒక్కరు కీలకమేనని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళిక విషయమై మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమం రెండో రోజు అంగన్వాడి ఆశ కార్యకర్తలతో పాటు ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి విషయంలో ప్రజలకు నిత్యం సేవలందించే ప్రధానమైన విభాగాల్లో అంగన్వాడీ ఆశ కార్యకర్తలు పాత్ర చాలా ఎక్కువ అని అన్నారు. భవిష్యత్తు ప్రణాళికలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని పనిచేయాలని కోరారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతున్న క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయితే మరింతగా అభివృద్ధి చెందగలుగుతామని అన్నారు. నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామానికి ఈనాడు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చిందంటే అధికారులు ప్రజాప్రతితులు కలిసి పనిచేయడం దానికి నిదర్శనం ఇదేనని అన్నారు ఆ విధంగా సమిష్టి కృషి చేయాలని కోరారు. మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు తీసుకున్న న్యాయం పూడి సర్పంచ్ రెడ్డి వరహాలు అభివృద్ధి విషయంలో కీలక భూమి పోషించిన ఎండిఓ దెందుకూరు సీతారామరాజులను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ లు సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ శ్రీవిద్య, వైద్య విభాగానికి చెందిన ఉపమాక శ్రీనివాసరావు, సూపర్వైజర్లు న్యాయంపూడి సర్పంచ్ రెడ్డి వరహాలు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, మూర్తి తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక

పలాస డిసెంబర్ 18 మేజర్ న్యూస్:జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు పలాస విద్యార్థులు ఎంపిక అయ్యారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ నిర్వహించిన అంతర కళాశాల ఖో ఖో పోటీలకు పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు బాలురు విభాగం లో ఐదుగురు, బాలికలు విభాగంలో ఒకరు జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారని కళాశాల




ప్రిన్సిపల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి బుధవారం తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ తెలిపిన వివరాల ప్రకారం ఎస్ గణపతి ఫైనల్ ఇయర్ బి ఏ, ఎస్ ప్రదీప్ సెకండ్ ఇయర్ బిఎస్సి, ఎస్ వాసుదేవరావు ఫైనల్ ఇయర్ బి ఎ,ఎస్ వంశీ ఫైనల్ ఇయర్ బీఎస్సీ,ఎస్ చంటి ఫస్ట్ ఇయర్ బీకాం మరియు బాలిక విభాగంలో కె.దీపిక ఫైనల్ ఇయర్ బి ఎస్సి విద్యార్థులు యూనివర్సిటీ అంతర పోటీలకు ఎంపిక అయ్యారని చెప్పారు.బాలురు విభాగం సెంట్రల్ యూనివర్సిటీ చెన్నైలో జరుగుతాయని బాలికల విభాగం పోటీలు పాండిచ్చేరిలో జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి తెలిపారు. కళాశాల స్థాపించి మూడు సంవత్సరాలు అయినప్పటికీ విద్యార్థులు అంతర్ యూనివర్సిటీ జాతీయ స్థాయి పోటీలకు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ పి మధును ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## గంజాయి నిందితుల కు రిమాండ్

నక్కపల్లి, డిసెంబర్ 18 మేజర్ న్యూస్ :గుట్టు చప్పుడు కాకుండా బస్సులో గంజాయి తరలిస్తున్న ఒక ముఠాను నక్కపల్లి పోలీసులు మండలంలోని వేంపాడు కాగిత టోల్ ప్లాజా వద్ద తనిఖీల్లో భాగంగా పట్టుకున్నారు. జి. మాడుగుల మండలం మద్దిగరువు, కుయిలీది ప్రాంతాల నుంచి తమిళనాడు రాష్ట్రానికి తమిళనాడుకు చెందిన పరమశివ, తిరుమురుగన్ వీర పాండ్యన్ తోపాటు బాలిక కలసి తమిళనాడు రాష్ట్రానికి 14 కేజీలు గంజాయితో తరలిస్తుండగా పట్టుబడ్డారు. పట్టుబడిన వారిని పూర్తిస్థాయిలో పరిశీలించి కేసు నమోదు చేసిన అనంతరం విశాఖ కోర్టుకు రిమాండ్ కు తరలించినట్లు సీఐ కే. కుమార్ స్వామి స్థానిక విలేకర్లకు మంగళవారం తెలిపారు. ఆయనతోపాటు ఎస్సై సన్నీ బాబు, హెడ్ కానిస్టేబుల్ బంగారి, హోంగార్డు రాజు, గోవిందు లు ఉన్నారు.



# విశాఖ డెయిరీ అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

## ఎమ్మెల్యే బేబినాయనకు వినతి పత్రం అందజేస్తున్న పాల ఉత్పత్తి రైతులు



బొబ్బిలి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

విశాఖ డెయిరీ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం కోటలో హౌస్ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే బేబినాయనకు రైతు సంఘం, పాల రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.గోపాలం, బి.రాంబాబు, పాల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్.ఆదినారాయణమూర్తి మాట్లాడుతూ విశాఖ డెయిరీ సహకార రంగం నుంచి కంపెనీ చట్టంలోకి మారిన తర్వాత డెయిరీలో అక్రమాలు జరుగుతున్నాయన్నారు. యాజమాన్యం అక్రమాలతో రైతులకు నష్టం జరుగుతుందన్నారు. ఆవు పాలు ధర తగ్గించడంతో పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. డెయిరీ అక్రమాలపై ప్రభుత్వం వేసిన హౌస్ కమిటీ సభ్యులు సమగ్ర విచారణ చేసి కంపెనీ చట్టం నుంచి సహకార రంగంలోకి డెయిరీను తీసుకు రావాలని కోరారు. అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని బేబినాయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేష్, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గత అధికారుల నిర్వాకంతో

# ఫ్రీ హెూల్డ్ దూరమైన శంబర, కొండపల్లి వలస రెవెన్యూ

**– డి పట్టాలు పొంది 50 ఏళ్లకు పైబడినా ఫ్రీ హెూల్డ్ పట్టాలకు నోచుకోని వైనం– రెవెన్యూ కార్యాలయంలో "డి" పట్టాల రిజిస్టర్ కనిపించకపోవడంతో ఈ దుస్థితి– ఈ రెండు రెవెన్యూ గ్రామాల్లో 294 మంది రైతులు ,327 డి పట్టా భూములు కలిగి ఉన్న వైనం– శంబర, కొండపల్లి వలస డి పట్టాల రిజిస్టర్ ఏమైంది– అధికారుల నిర్లక్ష్యానికి రైతులను బలి పశువులను చేస్తారా– దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్**

మక్కువ , డిసెంబర్ 19, మేజర్‌న్యూస్



పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం గత రెవిన్యూ అధికారుల నిర్వాకంతో వందలాది మంది డి పట్టా రైతులు ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఫ్రీ హెూల్డ్ పట్టాలకు దూరమయ్యారు. దీనికి సంబంధించిన వివరాలను పరిశీలించగా.. మక్కువ మండలంలో అతి ఎక్కువ డి పట్టా భూములు కలిగి ఉన్న శంబర , కొండపల్లి వలస రెవిన్యూ గ్రామాల్లో ప్రభుత్వం ప్రస్తుతం డి పట్టాల స్థానంలో అందిస్తున్న ఫ్రీ హోల్డ్ పట్టాలు ఒక రైతు కూడా పొందకపోవడం విచారకరం. ఇందుకు ఇక్కడ పనిచేసిన గత రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. శంబర రెవెన్యూ గ్రామ పరిధిలో డి పట్టాల వివరాలను పరిశీలించగా.. సర్వే నెంబరు ఒకటిలో మూడు నుండి 226 లో మూడు బి వరకు 237.63 ఎకరాల డి పట్టా భూమి ,145 మంది రైతులకు రైతులకు 1970 –1971 నుండి ఇటీవల వరకు అందజేశారు. ఇందులో ఎక్కువ శాతం 1970 –1971లో డి పట్టాలు గా అందజేశారు. అలాగే శంబర గ్రామపంచాయతీలో విలీనమైన కొండపల్లి వలస రెవిన్యూ గ్రామ పరిధిలో కూడా 49 మంది రైతులకు సర్వే నెంబరు ఆరులో ఒకటి నుండి 44 లో 7 బి వరకు 89.81 ఎకరాల డి పట్టా భూమి ప్రభుత్వం ఇక్కడ కూడా దాదాపుగా అధిక శాతం మంది రైతులకు 50 ఏళ్ల కిందటే డి పట్టాలు అందజేసినట్టు తెలుస్తుంది. శంబర రెవిన్యూ గ్రామ పరిధిలో అయితే సర్వే నెంబరు 130 లో 4.10 ఎకరాల డి పట్టా భూమి తీళ్ల (లేటు)శ్రీరాములు తండ్రి అప్పలనాయుడు అనే రైతుకు 1970లో ప్రభుత్వం డి పట్టా ఇచ్చి ఉన్నారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన తీళ్ల సూర్యనారాయణ , సర్వే నంబరు 125 లో 1970 లోనే డి పట్టా ఇవ్వడం జరిగింది. అలాగే 1971లో సర్వే నెంబరు 85 లో కోండ్రు అప్పలస్వామి , దురియ అప్పలస్వామి , తీళ్ల లక్ష్మున్నాయుడు , తీళ్ల పోలినాయుడు తండ్రి కూర్మినాయుడు, తీళ్ల అప్పలనాయుడు తండ్రి నరసన్నాయుడు, తీళ్ల నారాయణ,లకు డి పట్టాలు ఇచ్చినట్టు రైతుల వద్ద ఉన్న ఆధారాలు మేరకు స్పష్టమవుతుంది. 1980 లో తీళ్ల నారాయణ తండ్రి పోలినాయుడు డి పట్టా ఇచ్చారు. ఇటువంటివి శంబర , కొండపల్లి వలస రెవెన్యూ గ్రామంలో వందల మేరకు ఫ్రీ హెూల్డ్ పట్టాలకు అర్హులైన డి పట్టాలు పొందిని రైతులు ఉన్నారు. ఈ రెండు రెవిన్యూ గ్రామాల్లో 50 ఏళ్ల పైబడి రైతులకు ప్రభుత్వం డి పట్టాలుగా ఇవ్వడం జరిగింది. అయితే సదరు డి పట్టాల రిజిస్టర్ మక్కువ మండల రెవిన్యూ కార్యాలయంలో కనిపించకపోవడంతో కేవలం 1984 సంవత్సరం నుండి ఇచ్చిన డి పట్టాల రిజిస్టర్ మాత్రమే కార్యాలయంలో ప్రస్తుతం లభ్యం కావడంతో 1984 సంవత్సరం తర్వాత డి పట్టాలు పొందిన కేవలం మక్కువ మండలం నుండి 12 మంది రైతులకు మాత్రమే ఫ్రీ హెూల్డ్ పట్టాలు ప్రభుత్వం మంజూరు చేసినట్టు సోమ వారము నాడు శంబర గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో ప్రస్తుత తహశీల్దార్ షేక్ ఇబ్రహీం వెల్లడించగా తెలిసింది. ఈ నేపథ్యంలో 50 ఏళ్లకు పైబడి డి పట్టాలు కలిగి ఉన్న రైతులు తగు ఆధారాలు తమకు సమర్పిస్తే జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పిస్తామని ఆయన తెలపడం జరిగింది. ఏది ఏమైనా 2016 వరకు కార్యాలయంలో లభ్యమైన శంబర , కొండపల్లి వలస రెవెన్యూ గ్రామాల డి పట్టాల రిజిస్టర్ , తదుపరి దరిమిల ఎలా కనిపించకుండా పోయింది. దీనికి ఎవరు బాధ్యులని రైతుల ప్రశ్న.? దీనిపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని రైతుల వద్ద ఉన్న డి పట్టాల ఆధారంగా అర్హులైన రైతులకు ఫ్రీ హెూల్డ్ పట్టాలు మంజూరు చేయాలని శంబర , కొండపల్లి వలస రెవెన్యూ గ్రామ డి పట్టాల రైతులు కోరుతున్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు



**: తహసిల్దార్ విజయలక్ష్మి**

సారవకోట, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

భూ సమస్యలు పరిష్కరించడానికి బుధవారం నవతల గ్రామంలో రెవిన్యూ సదస్సు తహసిల్దార్ కే విజయలక్ష్మి నిర్వహించగా తొమ్మిది మంది భూ సమస్యలున్న బాధితులు దరఖాస్తు చేశారని తహసిల్దార్ తెలిపారు పరిష్కారం కోసం 45 రోజులు సమయం పడుతుందని బాధితులకి తెలి యజేశారు ఈ సదస్సులో సర్పంచ్ పల్లి శ్రీహరి విశ్రాంత ఉపాధ్యాయులు సురవరపు దేవరాజు తెం బూరు తిరుపతిరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బ్యాంకు రమణమూర్తి జనార్ధన స్థానిక గ్రామ ప్రజలు మండల సర్వేయర్ రామకృష్ణ ఆర్ బాలరాజు వీఆర్వో సత్యవతి పాల్గొన్నారు.

# ఘనంగా వినియోగదారుల 38వ వార్షికోత్సవ సదస్సు

పెదబయలు, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

మండల కేంద్రంలో వినియోగదారుల సంఘాల సామక్య ఆధ్వర్యంలో 38 వ వార్షికోత్సవ సదస్సు పెదబయలు గిరిజన సంక్షేమ బాలుర 1 ఆశ్రమ పాఠశాల లో ఎస్సి ఎస్టి కమీషన్ మెంబర్ చెండా లోహితాసుడు వినియోగదారుల జిల్లా సమాఖ్య అధ్యక్షుడు బూడిదే చిట్టిబాబు అధ్యక్షతన వినియోగదారుల అవగాహణ సదస్సునీ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యాతిథులుగా మండల పరిషత్ అధికారి ఎల్ పూర్ణయ్య ఎం పీ పి వరహాలమ్మ ఎం ఈ ఓ వీఆర్వో ఆజాద్ సీతగుంట ఎం పీ టీ సీ బొంజుబాబు గోమంగి ఎం పీ టీ సీ భాస్కరరావు వినియోగదారుల మండల అధ్యక్ష కార్యదర్శులు కూడా కృష్ణబాబు జుంబు దేవరాజు కిముడు సంజీవి బాబు కూడా నరసింగరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు చెండా బాలకృష్ణ సాదురాం వక్తలుగా మాట్లాడిన అంశాలను ఎం పీ డి వారు స్పందిస్తూ నష్టపోతున్న విదానాన్ని ప్రశ్నించడం మన అందరి హక్కు భవిషత్ కాలంలో కల్తీ లేని సమాజాన్ని తీర్చిదిద్దడం కోసం మా సహకారం ఎప్పుడు ఉంటుందని తెలియజేస్తూ వినియోగదారుల సంఘానికి ప్రోత్సాహాన్ని ఇస్తూ గ్రామ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాలు చేయాలని సూసించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులపై అటవీశాఖ అధికారులు దౌర్జన్యాలు మానుకోవాలి

సారవకోట, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

గిరిజనులపై అటవీశాఖ అధికారులు ఎటువంటి దౌర్జన్యాలకు పాల్పడకుడదని శ్రీకాకుళం జిల్లా గిరిజన ఐక్యవేదిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి చౌదరి లక్ష్మీనారాయణ మాస్టారు ఖండించి ఒక ప్రకటనలో తెలిపారు గిరిజనులు రెవెన్యూ కొండలు లేదా రిజర్వు అటవీ ప్రాంతాలు వద్ద స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని పోడు వ్యవసాయలు చేసుకుని వారి జీవనం జీవనోపాధి కొనసాగిస్తుంటారు అలాంటి వారిపై అటవీశాఖ అధికారులు కొందరు దౌర్జన్యాలకు పాల్పడడం సమంజసం కాదని తెలిపారు అటవీ అధికారుల వలన ఇబ్బందికి గురి అయిన కొందరు గిరిజనులు సంఘ నాయకులు తెలియజేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన ఐక్యవేదిక మండల అధ్యక్షులు జన్ని రామారావు ఉపాధ్యక్షులు బౌరుసింగి తులసయ్య మండల ప్రధాన కార్యదర్శి బిల్లుకూల దండాసి సంఘ నాయకులు ఈ విషయంపై పాల్గొని అటవీశాఖ అధికారులపై ఆవేదన వ్యక్తం చేశారు.

# శంబర జాతర ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

**– పనులు వేగవంతం చేయాలని ఆదేశం**



మక్కువ, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

జనవరి 27 , 28, 29 తేదీల్లో జరగనున్న శంబర పోలమాంబ అమ్మవారి జాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ బుధవారం నాడు పరిశీలించారు. ఇందులో భాగంగా చదురు గుడి వెనుక గల యాత్ర స్థలంలో జరుగుతున్న పనులు పరిశీలించారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరిపించాలని సూచించారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో పనులను వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డిఆర్ఓ హేమలత, డ్వామా పిడి , పి ఆర్ , డి ఈ చిన్నమనాయుడు తదితరులు ఉన్నారు.

# తరగతిని బట్టి విద్యాస్థాయిని పెంచాలి



సీతంపేట, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

సవర గోయిదిజి పి ఎస్ బుధవారం డిప్యూటీ డిఈ ఓ పి నారాయుడు సందర్శించారు. విద్యార్థుల విద్యా స్థాయిని పరిశీలించిన తర్వాత తరగతికి తగిన విధంగా పిల్లల్లో విద్యా స్థాయిని పెంచాలి.ఒకటి రెండు తరగతులకు సంబంధించి అక్షరమాల చార్ధులు తరగతి గదిలో ప్రదర్శించాలన్నారు .ప్రతి రోజు ఒకటి రెండు తరగతులకు అక్షరమాల మౌఖికంగా డ్రిల్లింగ్ చేయించాలి. నాలుగు ఐదు తరగతులకు చతుర్విధ ప్రక్రియలుపై ఎక్కువ ప్రాక్టీస్ చేయించాలి

# పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలి

**– ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు, నాయకులు**



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

కురుపాం మండలం ధర్మ లక్ష్మీపురం లో ఉన్న గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలకు ప్రహరీ గోడ లేనందున విష సర్పాల వలన విద్యార్థులకు భద్రత లేదని గ్రామస్తులు తల్లిదండ్రులు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కు బుధవారం వినతి పత్రం సమర్పించారు. పాఠశాల చుట్టూ అటవీ ప్రాంతం అయినందున విషసర్పాలు ఎక్కువగా తిరుగుతున్నందున విద్యార్థులు రాత్రిపూట భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే స్పందించి పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.

# రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ చేస్తున్నాం



రామభద్రపురం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులు లో వచ్చిన దరఖాస్తు ఆన్లైన్ చేస్తున్నామని తాసిల్దార్ ఆకుల సులోసనరాని తెలిపారు మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వివిధ సమస్యలపై రైతుల నుండి ఇప్పటివరకు 130 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు వీటిలో ఎక్కువగా గత రీ సర్వేలో వచ్చిన సమస్యలపైనే దరఖాస్తులు వచ్చాయని అన్నారు అలాగే రెవెన్యూ సదస్సులకు మంచి స్పందన వస్తుందని తెలిపారు.

# నానుతున్న వరికుప్పలు

## ఆందోళనలో రైతులు

పూసపాటిరేగ, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

తుఫాన్లు వరి రైతులను నిద్ర పట్టనియ్యడం లేదు. వరి కోతకు వచ్చే దశలో మూడుసార్లు తుఫాన్లు రావడంతో రైతులకు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందాల్సిన సమయంలో తుఫాన్లు రావడంతో పండించిన వరి పంట అంతా వర్షానికి తడిసి ముద్దవ్వడంతో వరి పంటకు పెట్టిన పెట్టుబడి అంతా బూడిదలో పోసిన పన్నీరు అయిందంటూ రైతులు గొగ్గోలు పెడుతున్నారు.మండలంలోని వేలాది ఎకరాల్లో వరి పంటలను రైతులు సాగు చేశారు. చాలావరకు పండిన పంటను కోతలు కూడా కోయడంతో కొంతమేర పంట పొలాల్లోనే నానుతున్నాయి. మరికొంద రైతులు పండిన పంటలను కుప్పలు పెట్టుకున్నప్పటికీ ఎడతెరిపి వర్షాలు కురవడంతో ధాన్యం దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది అంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పండిన వరి పంటలు ఎకరాకు 35 నుంచి 38 బస్తాల వరకు దిగుబడులు వస్తాయన్న సంతోషం వ్యక్తం చేస్తున్న సమయంలో తుఫాన్లు రైతుల గుండెల్లో పిడుగుల్లా వచ్చి రైతుల పంటలను కుదేలు చేయటంతో పండిన పంటలన్నీ వర్షాలకు ముద్దవ్వడంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలంటూ పెద్ద ఎత్తున రైతులు కోరుతున్నారు.



# ప్రారంభమైన వినియోగదారుల వారోత్సవాలు




మెలియాపుట్టి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

వినియోగదారులు చైతన్యవంతులు కావాలని కన్స్యూమర్ క్లబ్ మాస్టర్ ట్రైనీ ఎల్. వి .చలం కోరారు. బుధవారం మెలియాపుట్టి మండలం కరజాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వినియోగదారుల వారోత్సవాలు ప్రారంభం సందర్భంగా కన్స్యూమర్ క్లబ్ మాస్టర్ ట్రైనర్ ఎల్.వి. చలం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు . ఆయన మాట్లాడుతూ ....డిజిటల్ యుగంలో వినియోగదారుల సెల్ ఫోను కు ఫేక్ కాల్స్ లాటరీ పేలింద ని, లోన్లు ఇస్తామని, బ్యాంకుల పేరు చెప్పి ఓటీపీలు పాస్వర్డ్ లు అడుగుతుంటారని ఎట్టి పరిస్థితుల్లో సమాచారం ఇవ్వరాదని అన్నారు. వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా వారం రోజులు పాటు ర్యాలీలు ,అవగాహన సదస్సులు ,ఆహారపు కల్తీ పై అవగాహన ,వినియోగదారులు రక్షన చట్ట 2019 డిజిటల్ ప్రాడ్స్,జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కే .శ్రీరాములు ,కె గణేశ్ కుమార్, పి. రామారావు ,అర్జునుడు ,సి .ఆది నారాయణ్, సి. యాతిరాజ్ , పి భుద్దు టీ శ్రీనివాసరావు, దీనబందు ఎస్ .జగదీష్ , సింహా చలం , విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**– వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి వివేకానంద**

ఆమదాలవలస, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్




ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస గ్రామంలో గత ఆదివారం అర్ధరాత్రి దామోదర పద్మ హత్య కేసులో నిందితుడైన సొండి సురేష్ ను పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. పోలీస్ సర్కిల్ కార్యాలయం బుధవారం డి.ఎస్.పి సిహెచ్ వివేకానంద విలేకరులతో మాట్లాడుతూ గాజుల కొల్లివలస గ్రామానికి చెందిన దామోదర పద్మను భర్త దామోదర కృష్ణ ఇటీవల మరణించడంతో పద్మ తన ఇంటి వద్ద కిరాణా షాపు పెట్టుకుని జీవిస్తున్నట్లు వివరించారు. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన సురేష్ ఆమెతో చనువుగా ఉంటూ తరచూ ఫోన్లో మాట్లాడుతూ అవసరానికి డబ్బులు తీసుకుని అక్రమ సంబంధం పెట్టుకోగా, సుమారు మూడు నెలల నుండి పద్మ ముద్దాయి అయినా సురేష్ తో మాట్లాడకుండా వేరే వారితో చనువుగా ఉండేది. వారి ఇరువురుతో అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో సురేష్ ఎలా అయినా పద్మను చంపాలనే ఉద్దేశ్యముతో ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఆదివారం రాత్రి సుమారు 9:30 సమయంలో తనతో తీసుకుని వచ్చిన పదునైన బాకుతో అందరూ చూస్తుండగా పద్మ యొక్క ఎడమ వైపు, చాతి పైన పొడిచి కిందకు పడేశాడు.అనతరం సంగమేశ్వర కొండపైకి పారిపోయి దాక్కొని అప్పటినుండి అందరి ముందు పద్మాను చెడ్డ దానిలా చిత్రీకరించాలని ఉద్దేశంతో తనతో శారీరకంగా కలిసినప్పుడు ఫోన్లో వీడియో తీసి ఉంచిన వాటిని పద్మ యొక్క వాట్సాప్ ను తన ఫోన్ క్యూ ఆర్ కోడ్ ద్వారా పెట్టుకుని అందులో గ్రూప్ క్రియేట్ చేసి అందులో వారితో శారీరకంగా కలిసిన వీడియోలను పెట్టాడు. సొండి సురేష్ లొకేషన్ ఆధారంగా సంగమేశ్వర కొండ దగ్గర పోలీసులు అదుపులో తీసుకొని అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి సిహెచ్ వివేకానంద తెలియపరిచారు. సొండి సురేష్ 2023 జూన్ నెలలో పోలాకి మండలం ప్రియా గ్రహం కు చెందిన ఒక మహిళ వాలంటీర్నీ వేధింపులు గురిచేసి ఆమె ఫొటోస్, వీడియోస్ ఉన్నాయని చెప్పినట్లు వినకపోతే సోషల్ మీడియా గ్రూపులో పెడతానని బెదిరించినాడు. దీనిపై అప్పట్లో పోలాకి పోలీస్ స్టేషన్లో కూడా కేసు నమోదు అయినట్లు విచారణలో తేలిందని డిఎస్పి వివరించారు. ముద్దాయిని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో ముద్దాయిని అదుపులోకి తీసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించి కేసు చేదించడంలో ప్రతిభ కనబరిచిన సీఐ సత్యనారాయణకు, ఎస్ ఐ కే వెంకటేష్ కు మరియు పోలీస్ సిబ్బందికి డిఎస్పి వివేకానంద ప్రత్యేకంగా అభినందించారు.

# 48 గంటల్లో రైతులు ఖాతాలోకి ధాన్యం డబ్బులు జమ



బాడంగి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

మండలంలోని ముగడ, భీమవరం గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయధికారి కే. శిరీష ధాన్యం కొనుగోలు ప్రక్రియ ను పరిశీలించారు మరియు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యము మిల్లుకు పంపించిన 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతులు ఖాతాల్లోకి జమవుతుందని ఆమె తెలిపారు ముఖ్యంగా రానున్న మూడు రోజులు భారీ వర్ష సూచనలు ఉండటం వల్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు, ఈ మూడు రోజులు నూర్పిడి వాయిదా వేసుకోవాలని తెలిపారు రబి లో సాగు చేసిన పంటలు వివరాలు ఆర్ ఎస్ కె సిబ్బంది కు తెలియజేసి పంట నమోదు చేపించుకోవాలని తెలియజేశారుఅపరాలు పంటలు కి ఎకరానికి 300 రూపాయలు మొక్కజొన్న పంటకి 540 రూపాయలు వరి పంట కి 630/-, మామిడి 2000 రూపాయలుచొప్పున పంటలు బీమా చేయించుకోవాలని ఆమె కోరారు, ఈనెల 31 చివరి తేదీ అని ఆమె అన్నారు. అపరాలు ఉన్న పొలాలు పరిశీలించారు పూత సమయంలో 19-9-19 ఎకరాకు కేజీ పిచికారి చేసినట్లయితే దిగుబడి బాగా పెరుగుతుందని ఆమె తెలిపారు. ప్రకృతి వ్యవసాయం లో బాగంగా పేడ ఇంగువద్రావణం ,మరియు నీమాస్త్రం తయారు చేయించారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

టెక్కలి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్



కేంద్ర పౌర విమాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా టెక్కలి ప్రభుత్వ హాస్పిటల్ లో గల శ్రీ సత్యసాయి సేవా సమితి ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు బగాదిశేషగిరి రావు పాల్గొన్నారు. రామ్మోహన్ నాయుడు పేరు మీదుగా సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కోరాడ రాంప్రసాద్, టీఎస్ ఎన్ రమణ,దల్లి ప్రసాద్ రెడ్డి,ప్రఫుల్ల పరీడ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్ పేట, మండ గ్రామ సచివాలయాల సిమెంట్ బిల్లులు నేటికీ మంజూరు కాలేదు

**– సర్పంచుల సంఘం తరపున మా ఆవేదనను పట్టించుకోవాలి**




గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్ పేట, మండ గ్రామ సచివాలయాలకు సిమెంటు బిల్లులు నేటికీ మంజూరు కాలేదని ఆయా పంచాయతీల సర్పంచులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గుమ్మలక్ష్మీపురం సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్రావు, ఆర్.చైతన్య స్రవంతి, బిడ్డిక హైమావతి మాట్లాడుతూ, మా మూడు గ్రామపంచాయతీలలో సచివాలయ భవన నిర్మాణాలు 90% మేరకు నిర్మాణం జరిగిందని, గతంలో ఉపాధి హామీ పీడీ రామచంద్ర రావు గుమ్మలక్ష్మీపురం వచ్చిన సందర్భంగా మా తరపున కాంట్రాక్టుల కష్టాలను తెలియజేస్తూ లేఖను కూడా ఇవ్వడం జరిగిందన్నారు.కాంట్రాక్టర్లు వారి భార్యాపిల్లలను పట్టుకొని మా ఇండ్ల దగ్గరికి వచ్చి బాధపడుతూ ఉంటే చాలా బాధగా ఉందనీ, ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించి మా సమస్యను పరిష్కరిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ సచివాలయాలకు పెండింగ్ సిమెంట్ బిల్లులను చెల్లించి మిగతా పనులను పూర్తి చేసి సచివాలయాలను ప్రజలకు అందజేస్తారని కోరారు.ఈ కార్యక్రమంలో రాయగడ జమ్మూ సర్పంచ్ ప్రతినిధి బీసు, మండ సర్పంచ్ హైమావతి, జర్న సర్పంచ్, మరియు మాజీ ఎంపిటిసి రాజేష్ పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే మంచి లక్షణాలతో చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

– కేంద్ర ప్రభుత్వ ఎం ఎం టి సి డైరెక్టర్ మద్ది శ్రీనివాసరావు





గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

విద్యార్థి దశ నుండే విద్యార్థులు మంచి లక్షణాలను అలవాటు చేసుకుని సత్ప్రవర్తనతో మెలిగి మంచి పౌరులుగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎం ఎం టి సి డైరెక్టర్ న్యూఢిల్లీ, చత్తీస్గడ్ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిజెపి నాయకులు మద్ది శ్రీనివాసరావు హితవు పలికారు. బుధవారం ఆయన ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు చత్తీస్గడ్ రాష్ట్రం నుండి గుమ్మ లక్ష్మీపురం వచ్చిన సందర్భంగా స్థానిక ఏపీ గిరిజన గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఆయన గిరిజన విద్యార్థులతో మమేకమౌతూ మాట్లాడారు. విద్యార్థులు చెడుకు దూరంగా మంచికి దగ్గరగా మెలుగుతూ ఉత్తమ పౌరులుగా మనగలగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు విద్యాసంస్థల్లో సత్ప్రవర్తనతో మెలిగి మంచి భవిష్యత్తును పొందాలని, లేదంటే భవిష్యత్తు అంధకారమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ విద్యార్థుల పరీక్షలను దృష్టిలో పెట్టుకొని వారి మీద ఒత్తిడిని తగ్గించాలని పరీక్ష పే చర్చ అనే కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఉండే ఆందోళన భయాన్ని పారద్రోలేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలో ఇంతవరకు ఏ ప్రధాని ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టలేదని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారిలో ఉండే పరీక్ష భయాన్ని పోగొట్టడం గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. గిరిజన విద్యార్థుల్లో అనేక అంతర్గత శక్తులు ఉన్నాయని, వాటిని సరైన విధంగా మెరుగుపట్టి అమలు చేసినప్పుడే మంచి పౌరులుగా ఎదగగలరని శ్రీనివాసరావు హితవు పలికారు. అనంతరం చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ వీ.తిరుపతిరావు, ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.హరి మాట్లాడుతూ, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి ప్రవర్తనతో జీవితాన్ని మార్చుకోవాలని కోరారు. గంజాయి తాగడం, అమ్మాయిలకు ర్యాగింగ్ వంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తద్వారా భవిష్యత్తును మంచి మార్గంలో మలుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ హరిప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ యుగంధర్, గిరిజన సంఘ నాయకులు లోవరాజు, రామకృష్ణ, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తకోట సదస్సులో సింగిల్ డిజిట్ కే పరిమితమైన దరఖాస్తులు

రావికమతం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్



మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట లో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కేవలం 7 గురు రైతులు మాత్రమే భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు చేశారు. ఈ గ్రామంలో సుమారు రెండు వేల ఎకరాల సాగుభూమి వెయ్యి మంది రైతులు ఉన్నారు. వీరు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం గ్రామంలోనే రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేసింది. దీనికి ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు, దరఖాస్తులు అందుతాయని అధికారులు ఊహించారు. దీనికి భిన్నంగా కేవలం ఏడుగురు రైతుల మాత్రమే దరఖాస్తులు సమర్పించారు. అల్పపీడన వలన వర్షాలుకు పంటలను కాపాడు కొనడంలో రైతుల నిమగ్నమై ఉన్నందున దరఖాస్తులు తక్కువ వచ్చాయని , ఈ గ్రామం లో ఖచ్చితమైన రీసర్వే జరిగినందున కూడా ఫిర్యాదులు తక్కువ అందయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బి వెంకటరమణ ఎమ్మార్ఐ సతీష్, సర్పంచ్ కోన లోవరాజు కూటమి కి చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐదు కోట్ల ఉపాధి నిధులతో మండలంలో సిమెంట్ రోడ్లు కాలువులు నిర్మాణాలు

ఉపాది హామీ ఎపిఓ త్రినాద్ రావు



రామభద్రపురం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

మండలంలో 22 గ్రామపంచాయతీలో ఐదు కోట్ల 11లక్షలతో 80 అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఉపాధి హామీ పథకం ఏపీవో గోలగాని త్రినాధరావు తెలిపారు స్థానిక ఏపీవో కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల తర్వాత అన్ని పనులు పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు మండలంలో 135 ఫారం ఫండ్ పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు పంపించమని 72 గోకులం పనులు వేగవంతంగా జరుగుతున్న అన్నారు ప్రతి గ్రామపంచాయతీ వేతన దారులు పనుల్లో పెట్టాలన్న లక్ష్యంగా పెట్టుకున్నామని దీని ద్వారా 2000 మందికి ప్రతిరోజు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు వంద రోజులు పని కల్పన కింద 345 మంది పూర్తి చేశారని తెలిపారు ఈనెల కోరలేదు 500 మందికి వందరోజుల పని పని కల్పిస్తామని తెలిపారు మండలంలో 1000 షాక్స్ పిట్లు నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని ఇప్పుడు వరకు 500 గుర్తించమని తెలిపారు ప్రభుత్వం నిర్దేశించిన టాస్క్ ప్రకారమే కొలతలు తీసుకుని పనులు చేయాలని రెండు పూటలు పనులు చేయడం వలన 300 రూపాయలు వేతనం వచ్చే అవకాశం ఉందని అన్నారు

# డీజీపీ కమాండేషన్ డిస్క్ అవార్డు పొందిన సిఐ టీవీ తిరుపతిరావు

ఎస్పీ చేతుల మీదుగా బ్రాంజ్ మెడల్ పొందిన సిఐ టీవీ తిరుపతిరావు

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్



చిన్న మేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ తిరుపతిరావుకి ప్రతిష్టాత్మక బ్రాంజ్ మెడల్ లభించింది. రాష్ట్ర ప్రభుత్వం పోలీసు అధికారులకు ప్రతిష్టాత్మకంగా అందజేసే డిజిపి కమాండేషన్ డిస్క 22 బ్రాంజ్ మెడల్ తో పాటు సర్టిఫికెట్ ను బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్పీ మాధవరెడ్డి చేతుల మీదుగా చిన్న మేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ తిరుపతిరావు కు అందజేశారు. జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన మేరకు ఈ అవార్డును ప్రధానం చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగంలో విశేష ప్రతిభ కనబరిచిన మేరకు, అంకితభావంతో విధులు నిర్వహించినందుకు ఈ అవార్డును ప్రధానం చేసామని అన్నారు. అనంతరం సిఐ తిరుపతిరావు మాట్లాడుతూ ఈ అవార్డు వచ్చినందుకు తనపై మరింత బాధ్యత, బరువు పెరిగిందని అన్నారు. ఎవడు రావడం పట్ల తాను మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించి ప్రజలకు సేవలను అందిస్తానని అన్నారు. ఈ మేరకు తిరుపతిరావుకు అవార్డు వచ్చిన మేరకు పోలీసు ఉన్నతాధికారులు, ప్రజలు, సహచర సిబ్బంది అభినందనలు తెలిపారు.

# విద్యుత్ పొదుపుగా ఉపయోగించండి -భావితరాలకు వెలుగులు మిగల్చండి

మండల విద్యుత్ శాఖ ఏఈ నందన్

రావికమతం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్



విద్యుత్ పొదుపుగా ఉపయోగించి బావితరాలకు వెలుగులు మిగిల్చాలని మండల విద్యుత్ శాఖ ఏఈ నందన్ కోరారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా మండల వెలుగు కార్యాలయంలో బుధవారం విద్యుత్ పొదుపుపై ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు ఆయన అవగాహన కల్పించారు. ఇప్పటికే జల విద్యుత్, అణు విద్యుత్ ఉత్పత్తి క్రమేపి తగ్గడంతో సౌర విద్యుత్, పవన విద్యుత్ పై ఆధారపడుతున్న మన్నారు. ఇందన వనరులు తగ్గుతున్నందున భవిష్యత్తులో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకున్న చందాన ఇంధన వనరులు అంతంతమాత్రంగా ఉన్న ప్రస్తుతరణంలో విద్యుత్ పొదుపు పాటించి భవిష్యత్ తరాలకు వెలుగులు మిగల్చాలని ఆయన కోరారు. ఎల్ఈడి బల్బులు ఉపయోగించడం ద్వారా విద్యుత్తు ఆదా చేయొచ్చునని తెలిపారు. అలాగే తక్కువ బరువున్న ఇస్త్రీ పెట్టి వాడడం వలన కూడా విద్యుత్ ఆదా అవుతుందన్నారు. ఒక్క ఏసీ కి ఉపయోగించే విద్యుత్తు 30 ఫ్యాన్లు తిరుగుతాయని చెప్పారు . అనంతరం విద్యుత్ పొదుపు చిట్కాలపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ వెంకన్న బాబు, మండల పరిషత్ సూపరింటెంట్ స్వామి, మండల వ్యవసాయ శాఖ అధికారిణి రూప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామ్మోహన్ జన్మదిన వేడుకలు



కొత్తూరు, డిశంబర్ 18, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన కొత్తూరు లో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహననాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటు కొన్నారు. మండల పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆగతముడి బైరాగి నాయుడు ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బైరాగినాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు, మాజీ అధ్యక్షులు మాతల గాంధీ, సర్పంచ్ నెల్లి అచ్చుత రావు, నూలు వీరబద్రస్వామి,తీమర జగదీశ్వరరావు ఎద్దు దాసునాయుడు, కే రామకృష్ణ, టోంపల తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి



మెలియాపుట్టి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

తుఫాను నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మెలియాపుట్టి తాసిల్దార్ బి .పాపారావు కోరారు. బుధవారం మెలియాపుట్టి మండలంలో చాపర, పట్టుపురం, కోసమాల, పెద్దపద్మపురం,డబారు ,పద్ద గ్రామాలలో అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ తుఫాను నేపథ్యంలో రైతులు నాలుగు రోజులు వరకు వరి కోతలు వాయిదా వేయాలన్నారు. అలాగే కోసిన వరి పంటను కుప్పలు పెట్టాలని, నూర్పిడి ధాన్యాన్ని టార్పాలు వేయాలన్నారు.టా ర్పాలు కావలసిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి వారి వద్ద నుండి ప్రపోజల్ స్లిప్ తీసుకొని తాసిల్దార్ కార్యాలయంలో 650 రూపాయలు చెల్లించి టార్పాలు తీసుకువెళ్లాలని సూచించారు. తుఫాన్ ఆగిన తర్వాత రైతులు తిరిగి కార్యాల యానికి టార్పాలు అప్పగించి 650 రూపాయలు తీసుకోవచ్చని అన్నారు. ఆయనతోపాటు ఏవో ఎస్ దానకర్ణుడు, డిటి.బి. ప్రసాదరావు, తదితరులు ఉన్నారు.

# కప్పకల్లు గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి

ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందించిన గ్రామస్తులు



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

తమ గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదని, తక్షణమే తమ గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గుమ్మలక్ష్మీపురం మండలం, కప్పకల్లు గ్రామస్తులు ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కి బుధవారం వినతిపత్రం అందజేశారు. గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ పంచాయతీ, కప్పకళ్ళు గ్రామానికి రహదారి సౌకర్యం లేక అత్యవసర సమయాల్లో వైద్య సేవలు అందడం లేదని, రాకపోకలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ, కప్పకల్లు గ్రామానికి రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తానని, రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశం మెచ్చిన నాయకుడు రామ్మోహన్ నాయుడు



మెలియాపుట్టి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

దేశం మెచ్చిన నాయకుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు అని మాజీ ఎంపీపీ, టిడిపి నాయకులు సలాన మోహనరావు అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయములో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేరిట మండల టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సిక్కోలు ముద్దుబిడ్డ, నిగర్వి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరా రామ్మోహన్ నాయుడు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి దేశానికి, శ్రీకాకుళం జిల్లాకు సేవలు అందించాలని కోరారు. మాజీ మండల టిడిపి అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, ఏరుసు శ్రీనివాస్ రెడ్డి, బసవ భాస్కర్ రెడ్డి, బసవ పరమేశ్వర రెడ్డి, ఇప్పటి కృష్ణారావు మాస్టారు, సయ్యద్ సిలార్, దుక్క జోగారావు, కే. పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలుపై కొనసాగుతున్న శిక్షణలు

సారవకోట, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

మండల సమావేశం భవనంలో దేశ ప్రజలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధన కోసం మండల స్థాయి అధికారులు పంచాయతీ స్థాయి అధికారులు శిక్షణ తరగతులలో పాల్గొంటున్నారు ఈ కార్యక్రమంలో పంచాయితీ విస్తరణ అధికారి ప్రభాకరరావు ఎంఈఓ ఎంవి రమణ శిక్షణ కోఆర్డినేటర్లు సాగర్ వలి పాల్గొని అవగాహన శిక్షణలు తెలియజేశారు బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ విఆర్వోలు వ్యవసాయ శాఖ సిబ్బంది హెల్త్ శాఖ ఏఎన్ఎంలు మహిళా పోలీస్ లు పాల్గొన్నారు తరగతులు నేడు కూడా ఉంటుంది.




# వినియోగదారుల చట్టాల ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుంది

జాతీయ వినియోగదారుల వారోత్సవాలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్





వినియోగదారుల చట్టాలు ద్వారా ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న వైటిసి లో నిర్వహించిన జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మనం ప్రతిరోజు వినియోగించే వస్తువుల వలన ఏదైనా నష్టం వాటిల్లినప్పుడు వినియోగదారుల చట్టం ద్వారా న్యాయం జరుగుతుందన్నారు. మనం షాపుల నుండి ఏవైనా వస్తువులు తీసుకున్నప్పుడు కచ్చితంగా వాటి కాలపరిమితి చూసి తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎక్కడైనా వినియోగదారులకు అన్యాయం జరిగితే వినియోగదారుల మండలిని ఆశ్రయిస్తే తగు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి జిల్లా ప్రతినిధి పి.నాగమణి, ఎంఈఓ బి.చంద్రశేఖర్, డిప్యూటీ తాసిల్దార్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

**గర్భిణీల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే.** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న గిరి శిఖర గర్భిణీల వసతి గృహాన్ని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గర్భిణీలతో మాట్లాడి వారికి అందుతున్న వసతులపై అడిగి తెలుసుకున్నారు. డార్మెంటరీ, వంటగది పరిసరాలను పరిశీలించారు. గర్భిణీలకు పెట్టే పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలని, అలాగే వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. ఈమె వెంట వైటిసి ఇన్చార్జి రాము, జీసీసీ గోదాం ఇన్చార్జి సాంబశివరావు, గర్భిణీల వసతి గృహ సిబ్బంది ఉన్నారు.

# మీషోలో వృద్ధి చెందిన వావ్ స్కిన్ సైన్స్

విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

meesho

వ్యక్తిగత సంరక్షణ, వెల్‌నెస్‌లో అగ్రగామిగా ఉన్న వావ్ స్కిన్ సైన్స్, మీషోతో తన వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా భారతదేశపు టైర్ 2ప్లస్ మార్కెట్‌లలో తన ఉనికిని విస్తరిస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. గత సంవత్సరంలో మీషోతో వావ్ స్కిన్ సైన్స్ భాగస్వామ్యం టైర్ 2ప్లస్ ప్రాంతాల నుండి 1 మిలియన్ కొత్త కస్టమర్‌లను తీసుకువచ్చిందని , ఈ అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లలో దాని విశ్వసనీయ సహజ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను హైలైట్ చేస్తుందన్నారు.తదుపరి 12 నెలల్లో, వావ్ స్కిన్ సైన్స్ మీషోపై వార్షిక రికరింగ్ రెవెన్యూ లో 5 ఎక్స్ వృద్ధిని లక్ష్యంగా చేసుకుందని. ఈ భాగస్వామ్యం ద్వారా, పెర్ఫ్యూమ్‌లు, ఫేస్‌వాష్, సీరమ్‌లు, క్రీములు, సన్‌స్క్రీన్‌లు, షాంపూలు, హెయిర్ ఆయిల్‌లు, అలోవెరా జెల్, హెల్త్ డ్రింక్స్ వంటి వర్గాలలో బలమైన డిమాండ్ కారణంగా వావ్ స్కిన్ సైన్స్ టైర్ 2ప్లస్ మార్కెట్‌ల నుండి ఆర్డర్‌లలో 10 ఎక్స్ వృద్ధిని సాధించిందని నాణ్యత, ప్రభావానికి బ్రాండ్ యొక్క నిబద్ధత చిన్న పట్టణాల్లోని వినియోగదారులతో ప్రతిధ్వనించిందని అందం, సంరక్షణ స్థలంలో వావ్‌ను ప్రాధాన్య ఎంపికగా ఉంచిందన్నారు. వావ్ స్కిన్ సైన్స్ సహ-వ్యవస్థాపకుడు మనీష్ చౌదరి మాట్లాడుతూ, "మీషోతో మా భాగస్వామ్యం రూపాంతరం చెందిందని కొత్త వృద్ధి అవకాశాలను అన్‌లాక్ చేయడానికి, టైర్ 2ప్లస్ ప్రాంతాలలో బలమైన బ్రాండ్ విధేయతను పెంపొందించడానికి మాకు వీలు కల్పిస్తుందన్నారు.

# నాన్ డయేరియా కేసుల్లో డీహైడ్రేషన్ పై అశ్రద్ధ

విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

నాన్ డయేరియా కేసుల్లో డీహైడ్రేషన్ పై అశ్రద్ధ వహిస్తున్నారని కెన్‌వ్యూ ఇండియా 'ది హైడ్రేషన్ గ్యాప్ ఫర్ నాన్ డయేరియా ఇల్నెసెస్' నివేదికలో వెల్లడైంది. నాన్ డయేరియా కేసుల్లో జ్వరాలు, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు, వైరల్ వ్యాధులు, వేడి వల్ల కలిగే అలసట, బలహీనత తదితర ఉన్నాయి. నాన్ డయేరియా కేసుల్లో ఫ్లూయిడ్స్, ఎలక్ట్రోలైట్స్, ఎనర్జీ (ఎఫ్ఈఈ) పాత్రపై ఈ తాజా నివేదికను విడుదల చేశారు. డయేరియా కారణంగా కలిగే డీహైడ్రేషన్ చికిత్సకు మార్గదర్శకాలు ఉన్నాయి. నాన్ డయేరియా సమయంలో కలిగే డీహైడ్రేషన్ నిర్వహణకు ఫ్లూయిడ్స్, ఎలక్ట్రోలైట్స్, ఎనర్జీ సమతుల్యం పునరుద్ధరించడం చాలా అవసరం. శాస్త్రీయంగా రూపొందించిన ద్రావణాలు ఉపయోగించడం మంచిదే. అయితే, భారత్‌లో ఈ ఎఫ్ఈఈ వినియోగంపై సరైన అవగాహన లేదు.

# వారానికి ఒక రోజే ఏ.ఈ విధులకు హాజరు.!

– ఏపిఈపిడిసియల్ ఏ.ఈ పై వినియోగ దారుల ఆరోపణ.!



మెరకముడిదాం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

మెరకముడిదాం మండల ఏపి ఈపి డిసియల్ ఏ.ఈ రమేష్ విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల రైతులు, వినియోగదారులు నుంచి పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. అత్యవసర విభాగం కిందకు వచ్చిన విద్యుత్ శాఖకు కు సంబంధించిన ఏ.ఈ ఇలా విధులు పట్ల నిర్లక్ష్యం వహించడంతో పలు విమర్శలు వస్తున్నాయి. ఆయన వారానికి ఒకే రోజు మాత్రమే విధులు కు హాజరు అవుతున్నట్లు, మిగిలిన రోజులు డ్యూటీ కి గైర్హాజర్ అవుతున్నట్లు కొందరు వినియోగదారులు పిర్యాదు చేసారు. ఈ విషయ మై కొందరు వినియోగదారులు ఏ.ఈ విధులకు గైర్హాజర్ అయిన ఫోటోలు ను మేజర్ న్యూస్ కు12 గంటలు ప్రాంతం లో పంపించారు. దీనిపై వెళ్లి పరిశీలించగా ఏ. ఈ ఆఫీసులో లేరు. ఖాళీ కుర్చీ కనబడింది.

**ఏ.ఈ రమేష్ వివరణ:** ఈ విషయం పై ఏ.ఈ రమేష్ ను వివరణ అడుగగా ఏ.ఈ ఉద్యోగం అన్నది ఆఫీసులో కూర్చున్న ఉద్యోగం కాదన్నారు. డ్యూటీలో భాగంగా ఏ సమయంలో ఎక్కడ ఉంటామో తెలియదన్నారు. విజయనగరం, చీపురుపల్లిలో జరిగే మీటింగులకు, మండలం లో ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెళ్లాలని అలాంటప్పుడు మాత్రమే ఆఫీసుకు రావడం లేదని మిగిలిన టైమ్ ఆఫీసులోనే ఉంటున్నట్లు తెలిపారు.

**ఏ.ఈ మాటల్లో వాస్తవం లేదు: పిర్యాదు దారులు.** ఇదిలా ఉండగా ఏపిఈపిడిసియల్ ఏ. ఈ రమేష్ మాటల్లో వాస్తవం లేదని , ఆయన డ్యూటీకి వస్తున్నది వారానికి ఒక్క రోజు మాత్రమే నని అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు విచారణ జరిపిస్తే ఆధారాలు తో సహా నిరూపిస్తామని పిర్యాదుదారులు ముక్తకంఠంతో తెలుపుతున్నారు.

# డోలీలు మోత లేకుండా లక్ష్యంగా రోడ్డు పనులు చేపట్టాలి

– బాగుజోలలో ఉపాధి హామీ పనులు పరిశీలించిన కలెక్టర్

– రహదారులు లేని గిరిజన గ్రామాల జాబితా సమర్పించాలి



మక్కువ, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

పార్వతీపురం మన్యం జిల్లా లో డోలీలు అవకాశము లేకుండా రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం నాడు మక్కువ మండలం బాగుజోలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా ఆయన పరిశీలించారు. గిరిజన గ్రామాల్లో రహదారుల నిర్మాణం, ఉపాధి హామీ పనులు చేపట్టుటకు అవకాశాలను ఆయన పరిశీలించారు. రహదారులు అనుసంధానం లేని గ్రామాలు జాబితా తయారు చేసి సమర్పించాలని సంబంధిత ఇంజినీర్లను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని, అవసరమగు పనులు గుర్తించి పనులు సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని గిరిజన గ్రామాలకు రహదారులతో అనుసంధానం చేసి డోలీ మోతలు లేకుండా చేయాలని లక్ష్యంగా రోడ్డు పనులు చేపడుతున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి వి.ఎస్.నగేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన



బొబ్బిలి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

బొబ్బిలి నియోజకవర్గానికి చెందిన పలువురు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, గౌరవ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వారికి సాయం అందించారు. ఈ మేరకు సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరవ లిఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) అందజేశారు. అనంతరం బొబ్బిలి పట్టణానికి చెందిన శ్రీ పిన్నింటి బ్రహ్మాజీ కి లిరూ1,84,579, రామభద్రపురం మండలం, కొండకెంగువ గ్రామానికి చెందిన శ్రీ కత్తుల మహేష్ కి రూ45,000, బొబ్బిలి మండలం, కోమటిపల్లికి చెందిన ఆవాల మోహన సాయికృష్ణ ( ఆవాల త్రినాథ) కు లిరూ38,629, తెర్లాం మండలం, బూరిపేట గ్రామానికి చెందిన బి. ఆర్యవర్ధన్ ( బొమ్మలట పాపారావు)కు లిరూ25,000, చొప్పున చెక్కులను అందజేశారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే కోళ్ల




లక్కవరపుకోట, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

ప్రభుత్వము గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించి భూ తగాదాలు లేకుండా చేసే ఉద్దేశ్యముతో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు బుధవారం రంగరాయపురం గ్రామం లో జరిగిన సదస్సులో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వము అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ఇతర సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు అడుగులు వేస్తుంది అని గత ప్రభుత్వము ప్రజల భూమి హక్కులను కాలరాసే చట్టాలను చేస్తే టీడీపీ కూటమి ప్రభుత్వము మాత్రంరైతుల భూ సమస్యలు పరిష్కరించి వారి హక్కులను కాపాడే ప్రయత్నం చేస్తుందని ప్రజలు ఈ విషయం గమనించాలి అన్నారు ఈ సదస్సులో రంగరాయపురం నుంచి 10 నుంచి వెంకన్న పాలెం 14 అర్జీలు వచ్చాయని వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తహసీల్దార్ ప్రసాదరావు తెలిపారు ఈ కార్యక్రమంలో డి ప్రత్యేక అధికారి యూ మాణిక్యాల నాయుడు ఎం ఈ ఓ కూర్మారావు మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు సర్పంచ్ రామలక్ష్మి జగ్గన్నదొర వి ఆర్ ఓ గణేష్ చంద్రిక పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీల జనాభా పెరిగింది రిజర్వేషన్స్ పెంచకుండా వర్గీకరణ చేస్తారా?

### వర్గీకరణ వద్దు అన్న మాల మహానాడు నాయకులు



లక్కవరపుకోట, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

దేశం లోను రాష్ట్రములోని స్వతంత్ర భారత దేశం లో ఎస్ సి ల జనాభా పెరుగుతూ వస్తుంది అని అలాగే ఎస్ సి ల జీవనప్రమాణాలు పెరగక పోగ దిగజారి పోతుంటే రిజర్వేషన్స్ జనాభా ప్రాతిపదికన పెంచక పోగా వున్నా రిజర్వేషన్స్ లో వర్గీకరణ పేరుతో ఎస్ సి ల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయా కుట్రలను మానుకోవాలని మాల మహానాడు ఉత్తరాంధ్ర అధ్యక్షులు గొల్ల ఈశ్వరరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పతివాడ నాగభూషణంలు అన్నారు బుధవారం ఏస్సీ వర్గీకరణ కమిటీ చైర్మన్ ను విశాఖ పట్నం కలెక్టరేట్ లో కలుసుకుని వర్గీకరణ చేయవద్దు అని దీని వలన దళితుల ఐక్యత పోయి పరిస్థితులు ఇంకా అధ్వాన్నంగా తయారు అవుతాయి అన్నారు వర్గీకరణ కంటే రిజర్వేషన్స్ పెంచే ఆలోచన చేయాలని అలాగే రెసెర్వేషన్స్ లో దొంగ సర్టిఫికెట్స్ ఎస్ సి ల ఉద్యోగాలు హక్కులు కాజేసేవారిని రిజర్వేషన్స్ సరిగ్గాఅమలు చేయని వారి పై చర్యలు తీసుకోవాలని చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కి విన్నవించినట్లు తెలిపారు వర్గీకరన ఆర్టికల్ 341 ప్రకారం వర్గీకరణ చెల్లదు అని 2014 లో సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన తీర్పును పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

## అమరవీరుల కుటుంబాలకు ఓదార్పు

### - పాల్గొన్న సైనిక సంక్షేమ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట రెడ్డి

బొబ్బిలి, డిసెంబర్ 18 మేజర్‌న్యూస్



ఆర్మీ విధులు నిర్వహిస్తూ వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహకారం ప్రభుత్వం తరఫున అందిస్తామని రాజ్య సైనిక సంక్షేమ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకటరెడ్డి (రిటైర్డ్) వీఎస్ఎం అన్నారు. ఆయన బుధవారం విజయవాడ నుండి విజయనగరం సైనిక సంక్షేమ కార్యాలయం కు వార్షిక తనిఖీలలో భాగంగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అమర జవాన్ల బాడంగి మండలం బొచ్చువానివలస వలస గ్రామనికి చెందిన సి యఫ్ ఎన్ గొట్టాపు శంకర్రావు కుటుంబన్ని, బొడ్డవలస గ్రామం చెందిన నాయక్ తేలు దినేష్ కుటుంబాలను సైనిక సంక్షేమ సంచాలకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేతులు మీదగా వీర జవాన్ ల కుటుంబల భార్యలకు రూ.50వేలు, వారి తల్లిదండ్రులకు రూ.50 వేలు చెప్పున సాయుధ దళాల నిధుల నుండి సైనిక సంక్షేమ శాఖ తరుపున చెక్ రూపంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలకు సైనిక సంక్షేమ ల కొరకు వివరించారు . అలాగే ఈ సి హెచ్ ఎస్ హాస్పటల్ సదుపాయాలు , స్కూల్ ఫీజు బెనిఫిట్స్ తదితర అంశాలపై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు, మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ రాజారావు, మాజీ జిల్లా సైనిక సంక్షేమ అధ్యక్షులు సబ్బన సతీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ జి రమేష్ తదితరులు పాల్గున్నారు.

## తుఫాను కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలి

### వ్యవసాయ శాఖ అసిస్టెంట్‌లు గ్రామాల్లో ఉండి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి : వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్



బొబ్బిలిరూరల్, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

తుఫాను కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సహాయకులు గ్రామంలో ఉండి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అనంతరం కారాడ గ్రామంలో పొలం పిలిచింది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా వరి పంటలో వేసేటువంటి మొక్కజొన్న పంటపై రైతులు అవగాహన కల్పిస్తూ మొక్కజొన్న పంటలో వివిధ దశల్లో చేపట్టవలసిన కార్యక్రమాలు గురించి రైతులు కావాన కల్పిస్తూ ప్రధానంగా మొక్కజొన్న దిగుబడులని శాసించేటువంటి అంశమైన కడుపు నివారణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అదేవిధంగా మొక్కజొన్న వచ్చే కత్తెర పురుగు నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు అదేవిధంగా ఎరువులు యజమాన్యంపై రైతులకు వివరంగా విశీదీకరించి అధిక దిగుబడి ఏ విధంగా సాధించవచ్చు అనేటువంటి అంశంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

## బాలకార్మిక నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ తనికీలు



కొత్తూరు, డిశంబర్ 18, మేజర్‌న్యూస్

మండలంలో బాలకార్మిక నిర్మూలన కోసం లేబర్ ఆఫీసర్ వై యస్ కైలాస్, మరియు కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొత్తూరులో బుధవారం ప్రత్యేక తనికీలు నిర్వహించారు. బట్టలు ,కిరాణాషాపులు,టి స్టాల్స్ తదితర వ్యాపారసంస్థల లో బాలకార్మికుల చేత పనిచేయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. పలు వ్యాపార సముదాయాల్లో తనికీలు చేపట్టారు. బాలకార్మికులు ఎచ్చట పనిచేస్తున్న దాఖలాలు కన్పించలేదు. తనికీల్లో హిరమండలం కార్మిక శాఖ అధికారి వై యస్ కైలాస్, సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ కోర్డినేటర్ జి జగన్, యస్మం సి బాలురు హాస్టల్ వార్డెన్ ఉమామహేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బూరీ పేట బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందజేత



తెర్లాం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

తెర్లాం మండలం బూరుపేట గ్రామానికి చెందిన బొమ్మలాట పాపారావు కు బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ ఆర్ కే కే రంగారావు బేబీ నాయన చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. అదేవిధంగా తన సొంత నిధులు వెచ్చించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కూడా ఆయన అందించడం హర్షదాయకం. గత కొన్నేళ్లుగా బొమ్మలాట పాపారావు కుమారునీ కు ఆరోగ్య రీత్యా అనారోగ్యం పాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందించాలని బేబీ నాయన దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ప్రయత్నం చేశారు. తత్ఫలితంగా సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అని చెక్కును తన సొంత నిధులు వెచ్చించి పదివేల రూపాయలను బుధవారం ఆయన బూ రి పేట గ్రామ పెద్దల సమక్షంలో బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో బూ రిపేట గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీ పడవద్దు

### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

బాడంగి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనులు నాణ్యతలో రాజీ పడవద్దని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు బుధవారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏ పీ ఓ విజయలక్ష్మి ఈసీ, సాంకేతిక సహాయలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ పర్సన్ డేస్ ఇంప్రూవ్మెంట్, క్యాటిల్ షేడ్స్ పూర్తి చేయటం, యావరేజ్ వేతనం పెంచటం , జీరో మ్యాన్ డేస్ ఎక్కడ నమోదు కాకుండా చూడటం.అమృత సరోవర్ ట్యాంకులు గుర్తించడం, ఫిష్ పొంది ఐడెంటిఫి కేషన్, క్లోజర్ అఫ్ వర్క్స్,100 డేస్ పని కల్పించటం, ప్రతి గ్రామపంచాయతీ లో ప్రతీ రోజూ పనికల్పించటంవంటి అంశాలు పై సమీక్షించారు.



## రేపు సరుబుజ్జిలి మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

సరుబుజ్జిలి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

సరుబుజ్జిలి మండలంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కె.వి ఫీడర్లలో మరమ్మత్తులు కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. సరుబుజ్జిలి, రొట్టవలస, యరగాం ఫీడర్లు మరమ్మతుల దృశ్య విద్యుత్తు నిలుపుదల చేస్తున్నట్లు చెప్పారు. మండల పరిధిలో మర్రిపాడు నుంచి కొత్తకోట,రొట్టవలస నుంచి పురుషోత్తపురం, కూనజమ్మన్నపేట నుంచి యరగాం, పెద్ద సవలాపురం, వెన్నెలవలస నుంచి చిగురువలస, గోనెపాడు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వివరించారు. వినియోగదారులు ఈ సమస్యను గుర్తించి సహకరించాలని తెలియజేశారు.

## సస్యరక్షణతోనే పంటల దిగుబడి

ఆమదాలవలస రూరల్, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

సస్య రక్షణ పద్ధతులతోనే పంటల దిగుబడి సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు అన్నారు. ఆమదాలవలస మండలం కనుగులవలస గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెసర, మినుము, రాగులు వంటి పంట మార్పిడి వలన భూసారం పెరిగి ప్రధాన పంటల్లో దిగుబడి పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. పెసర మినుము పంటల్లో సరైన యాజమాన్య పద్ధతులు పాటించకపోవడం వలన రకరకాల సమస్యలు ఎదురవుతాయని అన్నారు. సరైన సమయంలో కలుపు నివారణ చెయ్యకపోవడం వలన బంగారు తీగ రకరకాల తెగుళ్లు సోకుతాయని అన్నారు. సరైన యాజమాన్య పద్ధతుల్లో సాగు చేస్తే వాణిజ్య పంటలతో సమానంగా ఆదాయాన్ని పొందవచ్చునని సూచించారు. రబీ సీజన్లో పండించే అపరాలు సాగుపై రైతులు పాటించాల్సిన సస్యరక్షణ చర్యలపై తగు సూచనలు సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూక రాజు, వి ఏ ఏ సంతోష్, రైతులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం ఆశాజ్యోతి రామ్మోహన్ నాయుడు

### శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, డిసెంబర్ 18 మేజర్‌న్యూస్



తెలుగుదేశం ఆశాజ్యోతి రామ్మోహన్ నాయుడు అని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం కేంద్ర పౌర విమానయనాశాఖా మాత్యుల జన్మదినం సందర్భంగా నరసన్నపేట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి తెలుగుదేశం, కూటమి అభిమానులతో కలసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కేక్ కట్ చేసి కేంద్ర మంత్రివర్యులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ స్వర్గీయ కింజరాపు ఎర్రం నాయుడు మరణానంతరం తెలుగుదేశం పార్టీకి ఇక భవిష్యత్తు లేదని చాలామంది పార్టీని విడనాడారన్నారు. అటువంటి తరుణంలో రామ్మోహన్ నాయుడు మూడు మార్లు పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికై ఒక కీలకమైన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తన సత్తాను చాటారన్నారు. శ్రీకాకుళం జిల్లా వాణి ప్రపంచ స్థాయిలో వినిపించే విధంగా కృషి చేస్తున్న రామ్మోహన్ నాయుడు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల పార్టీ అనుబంధ కార్యదర్శులు, సర్పంచ్లు,ఎంపిటిసి సభ్యులు,నీటి సంఘాల అధ్యక్షులు,ఇతర ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆ భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా..!

### - యువత విచ్చలవిడిగా మందు, సిగరెట్లు అచ్చట వినియోగం
### - భయభ్రాంతులకు గురి అవుతున్న మహిళలు - చీకటి పడితే చిందులే
### పెడదారి పడుతున్న యువత- తక్షణమే పోలీసులు చర్యలు చేపట్టాలి



నరసన్నపేట, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్

నరసన్నపేట పట్టణం నేతాజీ వీధి వద్ద నిర్మాణంలో ఉన్న ఖాళీ బిల్డింగ్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. బిల్డింగ్ లోపల యువజంటలు చెట్టా పట్టాలేసుకుని తిరుగుతున్నారు. పలు పాఠశాలలు కళాశాలలు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఈ ప్రాంతంలో విచ్చలవిడిగా సంచరిస్తూ, మందు, సిగరెట్లు వంటి మత్తు పానీయాలు సేవించడం జరుగుతున్నట్లు స్థానికుల సమాచారం. పాఠశాలల ఉపాధ్యాయులు వీటిపై స్థానిక పోలీస్ స్టేషన్ సమాచా రాన్ని గతంలో అందజేయడం జరిగింది. సాయంత్రం సమయాలలో ఈ ప్రాంతంలో పోలీస్ బీట్ ఏర్పాటు చేయాలని సూచించారు. సాయంత్రం 6 దాటిన తర్వాత ఈ రహదారి వెంబడి ఒంటరి మహిళలు ప్రయాణం చేయడానికి భయపడు తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నరసన్నపేట పట్టణంలో ఖాళీగా ఉన్న భవంతులు, సగం కట్టి ఉన్న, సెక్యూరిటీ లేని భవనాలలు అసాంఘిక కార్యక్రమాలు నెలవై ఉన్నాయని పోలీస్ శాఖ వారు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఇలాంటి వాటిపై నిఘా పెడితే అసాంఘిక కార్యకలాపాలు అదుపులోకి వస్తాయని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విజ్ఞాన భాండాగరాలైన గ్రంథాలయాలు వెలవెల..

### - గ్రంథ పాలకులు లేని గ్రంథాలయాలు- నరసన్నపేట శాఖా గ్రంథాలయం దుస్థితి
### - పాఠకులకు అందుబాటులో లేని పుస్తకాలు

నరసన్నపేట, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్



ప్రభుత్వాలు గ్రంథాలయ నిర్వహణ బాధ్యతలను పూర్తిగా గాలికి వదిలేసినట్లు కనిపిస్తుంది. విజ్ఞాన భాండాగారాలుగా పిలిచే గ్రంథాలయాలు వెలవెలబోతున్నాయి. పాఠకులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో లేకపోవడం, వార్తాపత్రికలు కూడా కనీసం అందుబా టులో లేని దుస్థితి ఏర్పడింది. అవసరమైన సమాచారాన్ని కూడా అందించేవారు కరువయ్యారు. దానికి ప్రధాన తార్కాణం నరసన్నపేట గ్రంథాలయమే పెద్ద ఉదాహరణ. ఒకప్పుడు వందలాది మంది పాఠకులతో కళకళలాడే గ్రంథాలయం నేడు వెలవెలబోతుంది. కనీసం గ్రంధపాలకులు లేని దుస్థితి. నరసన్నపేటలోని శాఖా గ్రంధాలయం గ్రంథ పాలకులు లేక పాఠకులు ఇబ్బందులకు గురవుతున్నారు. జలుమూరు గ్రంథాలయం నుండి ఒక సహాయకురాలకు నరసన్నపేట శాఖా గ్రంధాలయానికి ఇన్చార్జిగా నియమించడంతో వారంలో రెండు రోజులు ఒక్క పూట మాత్రమే ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని సమాచారం. అప్పుడు కూడా ఉదయం పూట మాత్రమే ఇక్కడ అందుబాటులో ఉంటారని అనుకుంటున్నారు. కనీస సమాచారం కొరవడటంతో పాఠకులు ఇబ్బందులకు గురవుతున్నారు. పాఠకులు అడిగిన పుస్తకాలు ఇచ్చేందుకు అవకాశం లేకుండా పోయింది. పుస్తకాల గదికి తాళం వేయడం వల్ల పాఠకులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో లేకుండా పోయాయి.



## పార్లమెంట్‌లో అనర్గళంగా మాట్లాడే పార్లమెంటే రియన్ రామ్మోహన్ నాయుడు

### - రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకల్లో సిరిపురం- పార్లమెంట్‌లో రెండు భాషల్లో అనర్గలంగా మాట్లాడే పార్లమెంటేరియన్




కొత్తూరు, డిశంబర్ 18, మేజర్‌న్యూస్

పార్లమెంట్లో ఇంగ్లీష్ ,హిందీలో దక్షిణ భారత దేశంలోనే అనర్గళంగా మాట్లాడే పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడని భారతీయ జనతా పార్టీ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అతి పిన్న వయస్సు లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి బాధ్యతలు చేపట్టడం కూడ విశేషమని అన్నారు. ఆయన తండ్రి ఎర్రన్నాయుడు తెలుగులో దారాళంగా ప్రసంగిస్తే ఆయన కుమారుడు గా దేశంలో కాదు ప్రపంచ సమస్యలు పై అనర్గళం ప్రసంగించడం అదృష్టమని అన్నారు. మన యాస మన భాష వలే తెలుగులో ప్రాంతాల బట్టి తెలుగు యాస ఉంటుందని, అదేవిధంగా హిందీలో కూడ యాస ఉంటుందని, కానీ రామ్మోహన్ నాయుడు అసలైన భాష ఢిల్లీ లో మాట్లాడే హిందీ నాయుడు అనర్గళం మాట్లాడం మన అదృష్ట మన్నారు.వాజ్ పేయ్ గారికి ఎర్రం నాయుడు ఆప్తుడు కాగా ప్రస్తుతం మోడీ గారికి రామ్మోహన్ నాయుడు అత్యంత సన్నిహితుడ గా ఉండడం ప్రజల అదృష్టమన్నారు.

## ఘనముగా విశ్రాంతి ఉద్యోగులకు సన్మానం

జలుమూరు, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్



మండలంలోని తిమడాం లో పెన్షనర్స్ డే సందర్భంగా బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం బుడితి శాఖ వారు విశ్రాంతి ఉద్యోగులను ఘనముగా సన్మానించినట్లు అధ్యక్షులు నిక్కు హరి సత్యన్నారాయణ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పెన్షన్ బిక్ష కాదుబిఉద్యోగుల హక్కు అని అన్నారు. ముందుగా విశ్రాంతి ఉద్యోగి, ఎన్నో పదవులు అలంకరించిన తూతూ వీరభద్ర స్వామి మరణించిన సందర్భంగా ఆయనకు సభలో సంతాపాన్ని ప్రకటించారు. పెన్షనర్ బెనిఫిట్ అనేది డిసెంబర్ 17 ,1982 పొందుతున్నట్లు చల్లపల్లి సింహాచలం తెలిపారు. మహానుభావులు డిఎస్ నకారా కేసును విచారించి చారిత్రాత్మక తీర్పును పెన్షనర్స్ కు ఇచ్చారని మరోసారి తెలిపారు. ఉపాధ్యక్షులు వాన కనకయ్య మాట్లాడుతూ పెన్షన్ ప్రభుత్వ విచక్షణ పై ఆధారపడలేదు. పెన్షన్ గత సేవలకు ప్రతిఫలం మాత్రమే పెన్షన్ సుదీర్ఘ కాలము పని చేసినందుకు వృద్ధాప్యంలో లేమిని నివారించుటకు ఇచ్చే ఆర్థిక సహాయమని తీర్పులో పేర్కొన్నారని అన్నారు. సీనియార్టీ ప్రాతిపదికపై సుమారు 15 మంది విశ్రాంతి ఉద్యోగులను దుస్సాలవులతో సత్కరించారు. అదేవిధంగా నరసన్నపేట ఎస్ టి ఓ కొండల్ రావు, కోటబొమ్మాలి ఎస్ టి ఓ హిందూమతి మాట్లాడుతూ 315 జీవో ప్రాప్తికి విశ్రాంతి ఉద్యోగి ,భార్య చనిపోతే వారి పిల్లలకు సర్వీసులో ఉండేటప్పుడు వివాహము కాకుండా ఉండేవారు, విడాకులు తీసుకున్న వారు సర్వీస్ లో ఉండేటప్పుడు వారి పేర్లు నమోదు అయితే వారికి కూడా పెన్షన్ ఇవ్వొచ్చని ఆ జీవోలో ఉన్నదని సభా ముఖముగా పేర్కొన్నారు. మరో కొత్త విషయం కూడా భార్య చనిపోతే మట్టి ఖర్చులు నిమిత్తం 25 వేల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ పెన్షనర్స్ కు ఎటువంటి సమస్యలు ఉన్నా తెలపమని పేర్కొన్నారు. పెన్షనర్స్ కు డేట్ అఫ్ బర్త్ ప్రూఫ్ కు ఫస్ట్ ప్రిఫరెన్స్ ఓటర్ ఐడి లేక పాన్ కార్డు లేక డాక్టర్ సర్టిఫికేటు లేక ఆధార్ కార్డు ఆధారముగా వారి డేట్ అఫ్ బర్థను మారుస్తామని నరసన్నపేట, కోటబొమ్మాలి పెన్షనర్స్ తెలిపారు. వీరికి కూడా ఘనముగా విశ్రాంతి ఉద్యోగులు సత్కరించారు. భోజనం వసతి సౌకర్యాలు కల్పించిన విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు అధ్యక్షులు నిక్కు హరి సత్యన్నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్యధికముగా విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.